


# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 131, పేజీలు - 08 | మంగళవారం, ఆగష్టు1, 2023 | వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నంలో బీఆర్ఎస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలక ఇంకా పట్టుమని నాలుగు నెలలు కూడా లేదు. ఈసారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని గులాబీ బాస్ కేసీఆర్ వ్యూహాలు రచిస్తున్నారు. ఈనెల 3 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. బహుషా ఇదే చివరి అసెంబ్లీ సమేశాలనుకుంటా. ఈ నేపథ్యంలో అసెంబ్లీ సమావేశాలకు ముందు కేబినెట్‌ను సమావేశపరుస్తున్నారు కేసీఆర్. ఎన్నికలకు ముందు నిర్వహించే ఈ కేబినెట్ సమావేశం పూర్తిగా అన్నివర్గాల వారికి వరాలు కురుస్తాయని తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసే అవకాశం కనిపిస్తోంది.

### విపక్షాలను దెబ్బకొట్టేలా

ఈ నెల 3వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఎన్నికలకు అన్నివర్గాలను ఆకర్షించే ప్రయత్నంలో భాగంగా పలు ప్రకటనలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రతిపక్షాలను ఆత్మరక్షణలోకి నెట్టేలా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీజేపీ కూడా మళ్లీ పుంజుకునే ప్రయత్నం చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను అధిగమించేలా విపక్షాలకు అవకాశం ఇవ్వకుండా చేసేలా గులాబీ వ్యూహం ఉండబోతుందని సమాచారం.

### కీలక నిర్ణయాలు

తెలంగాణలో ఎన్నికల వాతావరణం హీటెక్కుతోంది. వరుస నిర్ణయాలతో అందరినీ ఆకట్టుకొనేలా సీఎం కేసీఆర్ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు జరగనున్న కేబినెట్ సమావేశం పలు నిర్ణయాలకు ఆమోద ముద్ర వేచనుంది. హైదరాబాద్ ఔటర్ రింగురోడ్డు చుట్టూ మెట్రో రైలు మార్గాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ భేటీలో 'మెట్రో' ప్రతిపాదనలపై చర్చించి సూత్రప్రాయంగా ఆమోదం తెలిపే అవకాశముంది. వీటితోపాటు మొత్తం 22 అంశాలతో కూడిన ఎజెండాపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించి కీలక 6లో





## మణిపూర్ ఘటనపై సీరియస్

- మణిపూర్ ఘటనలపై సుప్రీంకోర్టులో విచారణ
- బాధితులకు సత్వరం న్యాయం దక్కాలని వెల్లడి
- పోలీసుల తీరుపై సీరియస్ అయిన సుప్రీంకోర్టు

6లో

## హైదరాబాద్‌కు వరాలు, భారీ ప్రాజెక్టుల ప్రకటన

### - కేబినెట్ ఆమోదించినవి ఇవే



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ భవిష్యత్తు అవసరాల నేపథ్యంలో తెలంగాణ కేబినెట్ కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ప్రజా రవాణాను మరింత సులువు చేయడానికి నగరంలో చేపట్టాలని తలపెట్టిన కొత్త ప్రాజెక్టుల వివరాలను పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వివరించారు. హైదరాబాద్ మెట్రోను వివిధ ప్రాంతాలకు విస్తరిస్తామని వివరించారు. కొన్ని మార్గాల్లో కింది నుంచి రోడ్డు, పై నుంచి మెట్రో రైలు వెళ్లేలా డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లను నిర్మిస్తామని మంత్రి కేటీఆర్ వివరించారు. హైదరాబాద్ లో ప్రజా రవాణా దేశంలోనే అత్యంత మెరుగ్గా ఉండాలన్న సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు ఈ నిర్ణయాలు తీసుకున్నామని కేటీఆర్ వివరించారు.

### మెట్రో విస్తరణ ఇలా

మెట్రో విస్తరణలో భాగంగా మియాపూర్ - ఎల్బీ నగర్ మార్గంలో ఇటు ఇస్నాపూర్ వరకూ, అటు పెద్ద అంబర్ పేట్ 6లో

## గ్రామాల్లో సమగ్ర సర్వే, పట్టణాల్లో డిజిటల్ లైబ్రరీలు



### - రివ్యూ మీటింగ్ లో సీఎం జగన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమగ్ర సర్వే, డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఇందులో గ్రామాల్లో సమగ్ర భూసర్వేపై దృష్టిపెట్టాలని సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపైనా దృష్టి పెట్టాలని, అర్బన్ ప్రాంతాల్లో కూడా డిజిటల్ లైబ్రరీలను తీసుకురావాలని సూచించారు. చేయూత కింద స్వయం ఉపాధి పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని అధికారుల్ని ఆదేశించారు. లబ్ధిదారులు తొలివిడత డబ్బు అందుకున్నప్పుడే స్వయం ఉపాధి కార్యక్రమానికి అనుసంధానం చేస్తే ఆ మహిళకు పూర్తిస్థాయిలో మేలు జరుగుతుందని సీఎం తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ కింద చేపట్టే ఉపాధి కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష చేయాలని, ఆ కార్యక్రమాల పనితీరుపై మదింపు చేసేందుకు శాఖలో 6లో

## ఏపీ అప్పుల చిట్టా విప్పిన కేంద్రం


### - రఘురామ ప్రశ్నకు నిర్మలమ్మ జవాబు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారీస్థాయిలో అప్పులు చేస్తోందని నిత్యం విపక్షాలు విమర్శిస్తూనే ఉంటాయి. దీనికి జవాబుగా టీడీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల్ని వైసీపీ నేతలు తెరపైకి తెస్తుంటారు. అయితే వీరి విమర్శలు, ప్రతి విమర్శల్లో ఏపీ అసలు అప్పులెంత అనే విషయం సాధారణ ప్రజలకు అర్థం కావడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరోసారి పార్లమెంటులో ఏపీ అప్పులెంతో తేల్చిచెప్పేసింది. ఏపీలో జగన్ సర్కార్ ఇష్టారాజ్యంగా అప్పులు చేస్తోందని, ఎఫ్ఆర్బీఎం పరిమితిని దాటి అప్పులు చేస్తోందని, అసెంబ్లీకి కూడా వివరాలు ఇవ్వడం లేదని వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామకృష్ణంరాజు లోక్ సభలో కేంద్రం దృష్టికి తెచ్చారు. అసలు అప్పులెంతో చెప్పమని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను ప్రశ్నించారు. దీంతో స్పందించిన ఆమె ఏపీ అసలు అప్పులెంతో తేల్చిచెప్పేశారు. తాజాగా ఓసారి పార్లమెంటులో దీనిపై స్పష్టత ఇచ్చిన నిర్మల ఈసారి మరింత క్లారిటీగా 6లో

## ప్రాజెక్ట్ ల సందర్శనకు చంద్రబాబు

### - అలర్ట్ అయిన వైసీపీ, ఎదురుదాడికి రెడీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంతంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శించేందుకు రెడీ అయ్యారు. అయితే ఈ వ్యవహారంపై అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎదురు దాడి చేయాలని జిల్లాల రాయసీమ నాయకులను అలర్ట్ చేసింది. ఉమ్మడి కర్నూల్, కడప, అనంతపురం, నాలుగో రోజు చిత్తూరు జిల్లాల్లో చంద్రబాబు షెడ్యూల్ ఫిక్స్ అయింది.

### చంద్రబాబు ప్రాజెక్ట్ ల యాత్ర

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రాజెక్టుల పరిశీలన టూర్ లో భాగంగా మొదటి రోజు (ఆగస్టు 1న) నందికొట్కూరు లో రోడ్ షో నిర్వహించనున్నారు. ముచ్చుమర్రి ప్రాజెక్ట్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ సందర్శంచనున్నారు. మొదటి రోజు కర్నూల్, రెండో రోజు కడప, మూడో రోజు అనంతపురం, నాలుగో రోజు చిత్తూరు జిల్లాల లో 6లో

## ఏ బాధ్యతలు అప్పగించినా పని చేస్తా

### - ఢిల్లీలో బండి సంజయ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అధిష్ఠానం తనకు ఏ బాధ్యతలు అప్పగించినా చిత్తశుద్ధితో నిర్వహిస్తానని కరీంనగర్ ఎంపీ, బీజేపీ తెలంగాణ నేత బండి సంజయ్ అన్నారు. సోమవారం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. నడ్డాకు శాలువా కప్పి సన్మానించారు. ఈ నెల ప్రారంభంలో బీజేపీ అధ్యక్ష బాధ్యతల 6లో

## మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు షాక్

- కేసు పెట్టాలని కోర్టు కీలక ఆదేశాలు
- మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు కోర్టులో చుక్కెదురు
- ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశాలు
- మంత్రితో పాటు నలుగురు అధికారులపై కూడా



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఎన్నికలు చెల్లవంటూ కోర్టుల్లో దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం వరుసగా విచారణ జరుపుతోంది. అయితే ఇప్పటికే కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్ రావు ఎన్నికల చెల్లదంటూ ఉన్నత న్యాయస్థానం కీలక తీర్పునివ్వగా ఇప్పుడు మరో ఇద్దరు ఎమ్మెల్యేలు అందులోనూ మంత్రులైన శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్‌పై కూడా దాఖలైన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేస్తోంది. కాగా మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై దాఖలైన అనర్హత పిటిషన్‌పైనా నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు విచారణ జరిగింది. ఎన్నికల అఫిడవిట్‌లో శ్రీనివాస్‌గౌడ్ తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించారని ఆయన ఎమ్మెల్యేగా కొనసాగే 6లో

## ప్రభుత్వంలో టీఎస్ ఆర్టీసీ విలీనం

### - సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీఎస్ ఆర్టీసీకి కేసీఆర్ సర్కారు శుభవార్త వినిపించింది. టీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ.. కేసీఆర్ సర్కారు కీలక నిర్ణయం 6లో

## వాలంటీర్స్ వండర్స్- ఎపిసోడ్ ఇన్ఫినిటీ

### - టార్గెట్ చేసిన పవన్ కళ్యాణ్

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఒక వృద్ధురాలిని వాలంటీర్ హత్య చేసిన దారుణ ఘటన విశాఖలో చోటుచేసుకుంది. విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ లో చోటు చేసుకున్న ఈ ఘటనలో వరలక్ష్మి అనే 6లో



## ఓఆర్ఆర్ పై వాహనాల వేగం పెంపు

### - నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ అవుట్ రింగ్ రోడ్డుపై వాహనాల ప్రయాణ వేగాన్ని మళ్లీ 120 కి.మీకి పెంచుతూ నోటిఫికేషన్ జారీ చేసారు. గతంలో ఓఆర్ఆర్ పై వాహన ప్రమాదాలు అధికం కావడంతో వేగ పరిమితిని 120 కి.మీ నుంచి 100 కి.మీకి తగ్గించారు. అప్పటినుంచి ప్రయాణికుల భద్రత కోసం ఓఆర్ఆర్ పై అనేక చర్యలు తీసుకున్నారు. లైటింగ్ వ్యవస్థను మరింత మెరుగుపరిచారు. రహదారి భద్రత 6లో



# యువరైతు ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం..!!

**వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి ..**
**కుటుంబ సభ్యులను ఓదార్చే ఆర్థిక సాయం అందజేసిన టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో యువ రైతు ఆత్మహత్య చేసుకున్న కుమ్మరి మహిపాల్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి.నాయకులు మాట్లాడుతు యువ రైతు ఆత్మహత్యలు చేసుకోవడం బాధాకరమని ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు లేనేలేవని చెప్పిన ముఖ్యమంత్రి ఒకసారి వాస్తవాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ రంగంపై అవగాహన లేకుండా పనిచేయడం వలన రైతుల సమస్యలు పెరిగిపోయాయని మండిపడ్డారు. రైతు బంధు పథకం ఆత్మహత్యల నివారణకు పరిష్కారం కాదన్నారు. సమగ్రమైన వ్యవసాయ విధానం లేకపోవడం వలన వ్యవసాయం గాడి తప్పిందన్నారు. రైతు ఆత్మహత్యలపై జిల్లా స్థాయి కమిటీలు పనిచేయడం, ఫలితంగా బాధ్యత కుటుంబాలకు నష్టపరిహారం కూడా దక్కడం లేదన్నారు. రైతు భీమా ఇస్తే సరిపోదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు వ్యవసాయ రంగంనికి మొదటి ప్రాధాన్యత ఇస్తుంది అని అన్నారు.కౌడిపల్లి మండల్ ధర్మసాగర్ గేట్ వద్ద హనుమాన్ మందిరానికి 50,000 విరాళం అందచేసినా పిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి. హత్నూర మండలం కొన్యాల గ్రామంలో దానంపల్లి నారయణ దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ టీపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ టీపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు సుజాత సత్యం కౌడిపల్లి బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ కౌడిపల్లి మండలం అధ్యక్షులు శ్రీనివాస రావు నర్సాపూర్ మండల



అధ్యక్షులు మల్లేష్ వెల్దుర్తి మండలం అధ్యక్షులు మహేష్ రెడ్డి హత్నూర మండల అధ్యక్షులు క్రిష్ణ నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్ నర్సాపూర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు అజ్మత్ కొల్చారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు మాజీ అధ్యక్షులు దుర్గేష్ పిఎసిఎస్ మల్లేష్ యుత్ కంగ్రెస్ ఉపేందర్ గౌడ్,సుధాకర్ నాయక్ సీనియర్ నాయకులు నర్సింగరావు లింగమయ్య నర్సింగరావు శ్రీశైలం యాదవ్ జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా యువజన అధ్యక్షులు దాడిగా నరేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి నాయకులు సోమరపు అరుణ్ కుమార్





పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) 44 డివిజన్ జవహర్ నగర్ లో దానం నాగరాజు ఇటీవల స్వర్గస్తులయ్యారు వారి దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించిన బిజెపి రాష్ట్ర నాయకులు సోమరపు అరుణ్ కుమార్ ఈ కార్యక్రమంలో టు వీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముజీబ్, బండరాజు, మాతంగి శివ ,రెడ్డి రాజు, మల్లేష్, డిష్ శ్రావణ్ దాసరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ మట్కా గేమ్ నడిపిస్తున్న నిందితున్ని పట్టుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సుధాకర్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ నగర్ లో గల ఒక ఇంటి వద్ద నుండి ఆన్లైన్ మట్కా గేమ్ నడిపిస్తున్నడని అతని ఇంటికి వద్ద తనిఖీ చేసి 4,640 నగదు, ఫోన్ పే అమౌంట్ 11,431 (మొత్తం 16071/- ) రూపాయలు, 2 బుక్స్, 2 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని అతనిని విచారించగ గత సంవత్సరం నుండి అమాయక వ్యక్తులకు మాయ మాటలు చెప్పి తక్కువ కాలం లో ఎక్కవ డబ్బులు సంపాదించ వచ్చు అని మోసం చేస్తూ ఆన్లైన్ మట్కా గేమ్ ఆడిపిస్తున్నాని తెలపడం జరిగింది. నిందితున్ని స్వాధీనం చేసుకున్నావాటిని తదుపరి చర్య నిమిత్తం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

## కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కు లను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గానికి చెందిన శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, మియాపూర్, హఫీస్పెట్ చందానగర్, భారతినగర్ డివిజన్ లోని లబ్ధిదారులకు ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు అరేకపూడి గాంధీ,తదితర డివిజన్ల గౌరవ కార్పొరేటర్లతో కలిసి కల్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా మంజూరైన 320 మంది లబ్ధిదారులకు అక్షరాల 3,20,37,120 /- రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపేణా పంపిణీ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాద్ ముబారక్ పథకాలు పేద ఇంటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్యమని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ దేశానికే మార్గదర్శకిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, శ్రీనివాస్ పటేల్, ప్రజా ప్రతినిధులు, తదితర డివిజన్ల బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## బి సి లలో కులవృత్తి దారులకు లక్ష రూపాయల పథకంలో గౌడ్ లను చేర్చాలి



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్) గౌడ్ లను లక్ష రూపాయల పథకములో చేర్చని పక్షంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహారదీక్ష చేపడతానన్న గౌడ సంఘ నేత ఏగోలపు సదయ్య గౌడ్. ఓదెల తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన గౌడ సంఘం నాయకులు ఉన్నతాధికారులు హామీ ఇవ్వాలంటూ కార్యాలయంలో బైఠాయించిన నాయకులు తెలంగాణ ప్రభుత్వం బీసీ కులాలకు చేతివృత్తుల మీద ఆధారపడిన కులాల అభివృద్ధి కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసే పథకాన్ని పెట్టారు. కులవృత్తి పై ఆధారపడిన కులాల జాబితాలో తెలంగాణ లోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా అత్యంత ప్రమాదకరమైన కల్లు గీసే గీత వృత్తిని కులవృత్తి గా చేసుకుని జీవిస్తున్న కుటుంబాలు గౌడ కుటుంబాలు అని, అట్లాంటి గౌడ కులాన్ని బీసీ కుల వృత్తుల ఆర్థిక సాయం పథకం వర్తించే జాబితాళ చేర్చకపోవడం కేసీఆర్ ప్రభుత్వం గౌడ్ లమీద చూపిస్తున్న సవతితల్లి ప్రేమకు నిదర్శనమని గౌడ సంఘం నేత ఏగోలపు సదయ్య గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర అద్యక్షులు అంజి గౌడ్,లు అన్నారు. సోమవారం ఓదెల మండల కేంద్రంలో జిల్లా అద్యక్షులు వెగోలం శంకర్ గౌడ్ ,మండల గౌడ సంఘ అద్యక్షులు నల్లగొని వెంకటేష్ గౌడ్ నేతృత్వంలో వివిధ గ్రామాల గౌడ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్దఎత్తున గౌడ కులస్తులు మోకు ముస్తాదులతో మండల కేంద్రంలో ర్యాలీ చేపట్టి తహసీల్దార్ కార్యాలయంను ముట్టడించారు. అనంతరం ఎం అర్ ఓ కి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణా వస్తే తమ బతుకులు బాగుపడతాయని తెలంగాణ ఉద్యమంలో గౌడన్నలమంతా పెద్దఎత్తున ప్రత్యేక రాష్ట్ర సాధన లో కీలకపాత్ర పోషించామని, తీరా రాష్ట్రం వచ్చి ఇన్నేళ్లవుతున్నా గౌడ్ ల జీవనప్రమాణాలు ఏమాత్రం మారకపోగా వివక్షకు గురవుతున్నారని ఆవేదన చెందారు. గత 60 ఏళ్లుగా ప్రభుత్వాలకు కులవృత్తి ద్వారా ప్రత్యక్షంగా పన్నులు చెల్లిస్తూ ప్రభుత్వాన్ని పోషించే ఏకైక సమాజం గౌడ సమాజమేనని, అలాంటి గౌడవర్గానికి పక్షపాతం తో ప్రభుత్వం నుండి నిరాదరణకు గురి కావడం అన్యాయమన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరచి గౌడలను బీసీ లకు కేటాయించే లక్ష రూ పథకంలో చేర్చాలని లేదంటే గౌడ సమాజం నుండి ప్రభుత్వానికి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.. రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తామని ప్రకటించారు.

## జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయత్ సమాజం

**నూతన అధ్యక్షులుగా కోనాపురం మల్లికార్జున్**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) జగద్గిరిగుట్ట వీర శైవ లింగాయత్ సమాజం అధ్యక్షులుగా కోనాపురం మల్లికార్జున్ గెలుపొందారు. ఆదివారం జగద్గిరిగుట్ట వీరశైవ లింగాయత్ సమాజం ఎన్నికలు గుట్టపై గల సమాజం కార్యాలయంలో ఆ సంఘం ప్రతినిధులు శివశరణప్ప, ఆలూ ఈశ్వరప్రసాద్, చింది బద్రినాథ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 292 ఓట్లు పోల్ కాగా రెండోసారి నూతన అధ్యక్షుడిగా పోటీచేసిన కొనాపురం మల్లికార్జున్ 198 ఓట్లతో సమీప ప్రత్యర్థి శ్రీనివాస్‌పై 98ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తన విజయానికి సహకరించిన సమాజం సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షుడు మల్లికార్జున్ ఆధ్వర్యంలో కార్యవర్గం సభ్యులను ప్రకటించారు. కార్యవర్గం సభ్యులుగా శంకర్, వీరశెట్టి, మడెప్ప, రాములు, విజయ్ కుమార్, నాగేంద్ర, బస్వరాజ్, వీరేశ్, వీరన్న, రాజన్న, అంజయ్యలను నియమించారు. తదుపరి కార్యవర్గాన్ని త్వరలో నియమిస్తామని నూతన అధ్యక్షులు మల్లికార్జున్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో కోనాపురం మల్లికార్జున్ నూతన సంఘం సభ్యులు, ప్రతినిధులతో కలిసి సోమవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌ను, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్‌లు నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు.

## వాజేడు నూతన ఎస్సైని కలిసిన పాత్రికేయులు



వాజేడు (ప్రశ్న న్యూస్ ) వాజేడు పాత్రికేయుల సంఘం వాజేడు నూతన ఎస్ఐ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించిన వాజేడు ఐజేయు పత్రికేయులు వాజేడు మండలంలో గత నాలుగు రోజుల నుండి గోదావరి ముంపుకు గురైన గ్రామాలలో పగలు రాత్రి అనే తేడాలేకుంట వాజేడు మండల ప్రజలని కంటికి రెప్పలా పునరావాస కేంద్రాలకు తరలించి మౌలిక సదుపాయలు సమాకూర్చిన%శీ%దుకు వాజేడు నూతన ఎస్సై కి ఐజేయు పాత్రికేయులు సత్కరించారు ఈ కార్యక్రమంలో రాజు నర్సింహారావు మనోజు సరబాబు మోహన్ రావు ఉదేయుభాస్కర్ వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది

## ఉచిత సంతాన సాఫల్యం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**డాక్టర్ అనురాధ**

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ ) మెదక్ పట్టణ పరిసరాల ప్రాంతాల ప్రజలకు సంతాన సౌఫల్యం కోసం ఇదో చక్కటి అవకాశం అని డాక్టర్ అనురాధ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాదు వారి ఆధ్వర్యంలో %జువాా, ×ఎఖీ%, ఉచిత క్యాంప్ మెదక్ లో అనురాధ నర్సింగ్ హోమ్ లో 03:08:2023 గురువారం నాడు ఉచిత క్యాంపు నిర్వహిస్తున్నారు కావున మెదక్ పరిసరాల ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు మరియు పెళ్లయి రెండు మూడు సంవత్సరాలు గడిచిన గాని పిల్లలు పుట్టకపోవడం బాధపడుతుంటారు అయితే ఇప్పుడు మన మెదక్ లో అనురాధ నర్సింగ్ హోమ్ లో ఎటువంటి ఖర్చు లేకుండా అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు కావున ఈ క్యాంపు పాల్గొనేందుకు దంపతులు ముందుగా అనురాధ నర్సింగ్ హోమ్ హాస్పటల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి గల ఫోన్ నెంబర్ 9989483732 9948102975 8008812494 ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డాక్టర్ అనురాధ తెలిపారు.

## ప్రతి ఒక్కరు ప్రశ్నించే స్థాయికి ఎదుగాలన్నదే మా ఆలోచన జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు



మంథని (ప్రశ్నన్యూస్ ) మంథని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలే శ్రీనివాస్.రాజయ్యల స్ఫూర్తితో ముందుకు నడువాలే కుటుంబపాలనపై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలే ఈ ప్రాంత అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలే. సమావేశంలో జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసి ప్రజలను పట్టించుకోని పాలకులను ప్రశ్నించే స్థాయికి ప్రతి ఒక్కరు ఎదుగాలన్నదే మా ఆలోచన అని చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని ఉన్నత స్థాయి పదవులు అనుభవించి ఈ ప్రాంత అభివృద్ధి చేయకండా ప్రజల గురించి ఆలోచించకుండా నాయకులు ఇంకా మా దేవుళ్లని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అయితే నాగేపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ బిడ్డలు గొప్పగా ఆలోచన చేసి ప్రజల ముందు ఉంచారని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మలహర్ మండలం లోని వల్లెం కుంట గ్రామంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల పర్యటన



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని నియోజక వర్గం లోని మలహర్ మండలం లో ఇటీ వల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్ట పోయిన పంటల చూసి రైతులను ఓదార్చారు అధిక వర్షాల వల్ల బ్యాక్ వాటరుతో నీట మునిగిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతుల ను ఆదుకోవాలి అని నీట మునిగిన పంటలకు వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలి. జాయింట్ సర్వే చెప్పట్టి రైతులకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని వరదల వల్ల ఇసుక రైతుల పొలాల్లోకి రావడం వలన పేరుకుపోయిన ఇసుకను తీయాలి అంటే ప్రతి చిన్న సన్నకారు రైతులకు ఎకరానికి యాబై వేల నుండి డేబ్బ యి వేల వరకు కర్చు అవుతుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటి కై న నష్ట పోయిన రైతు సోదరులకు నష్ట పరిహారం ఇవ్వలేదు కట్టలూా నిర్మించి రైతు సోదరులకు నష్ట%శీ% జరగకుండాచూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది దీనిపైన ప్రభుత్వం బాధ్యత వహించి ప్రత్యేక ప్యాకేజ్ ఇచ్చి రైతులను ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు అతని వెంట పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హాఫీజ్ పెట్ డివిజన్ మౌళికవసతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**-కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్ ) జనప్రియ ఫేస్-1 అపార్ట్మెంట్,హాఫీజ్ పెట్ డివిజన్ హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని తెలిపారు హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ వి.పూజిత జగదీశ్వర్ గౌడ్.ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలో జనప్రియ ఫేస్-1 అపార్ట్మెంట్ నందు నూతనంగా చేపట్టాల్సిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను స్థానిక ప్రజలు,నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, శ్రీధర్, ప్రేమ, శిరీష, శోభ, హెచ్.ఎం.డబ్లు.ఎస్.ఎస్.బి మేనేజర్ పూర్ణేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మాస్టర్ ప్లాన్ అస్త్రంతో కలుషితం

పట్టణాల అభివృద్ధికి సిమెంట్, ఇసుక ఇంకా ఇతర అనేక ఖనిజాలు మైనింగ్ చేస్తున్నారు. వెలుగు జిలుగుల నగరాల కొరకు నిరంతరంగా విద్యుత్ అందించటానికి బొగ్గు మైనింగ్ చేస్తున్నారు. రోడ్లు, భవనాల నిర్మాణానికి నగరాల చుట్టూ ఉన్న గుట్టలను తొలుస్తున్నారు. పెరుగుతున్న పట్టణ జనాభాకు నల్లా తిప్పితే నీళ్ళు అందించటానికి ఆనకట్టల నుంచి కోట్ల లీటర్ల నీటిని తరలిస్తున్నారు. ఒక వినిమయ సంస్కృతికి కావలసిన అన్ని హంగులు ఇతర ప్రాంతాల సహజ వనరుల వినియోగం జరుగుతోంది. అయితే, ఇలాంటి నగరం నుంచి వెలువడే గాలి కాలుష్యం భూతాపం పెరగడానికి, స్థానికంగా 'హీట్ ఐలాండ్' పరిణామం ద్వారా వాతావరణ మార్పులకు కారణం అవుతోంది. వినియోగం ఇక్కడ జరిగినా ఉత్పత్తి, మైనింగ్ ఇంకెక్కడో చేయాల్సి వస్తుంది. అక్కడి కాలుష్యం ఇక్కడి వినియోగం వల్లనే అని గుర్తిస్తున్నారు. కోట్ల లీటర్ల నీటిని మళ్లిస్తే అందులో 80 శాతం మురికి నీటిగా మారుతోంది. ఈ మురికి నీటిని నగరం బయటకు వదిలి చుట్టూ పక్కల పర్యావరణానికి, వ్యవసాయానికి హాని చేస్తున్నారు. వేరే ప్రాంతం నుంచి మంచి నీటిని తీసుకుని, మురికి నీటిని బయటకు వదిలే ప్రక్రియ ఒక ఇంటి వాళ్ళు చేస్తే దౌర్జన్యం అంటాం. ఒక నగరం చేస్తే అభివృద్ధి అంటాం. అదే ఆధునికతలో ఉండే ఒక విచిత్రం. ఈ నగరాలు రోజూ లక్షల టన్నుల చెత్తను ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ చెత్తను నగరం/ పట్టణాల బయట, చుట్టూ పక్కల పల్లెలలో గుట్టలుగా పేరుస్తున్నారు. తద్వారా అక్కడ పర్యావరణానికి విఘాతం ఏర్పడుతున్నది. ప్రతి మహా నగరం వల్ల చుట్టు పక్కల ఉండే పల్లెలు అనేక రూపాలలో బలి అవుతున్నాయి.నగరాల మీద పడే వర్షం నీటిని ఒడిసిపట్టుకునే వ్యవస్థ ఎక్కడ లేదు. అక్కడ పడే వర్షం ప్రతి చుక్క నేల మీద పడిన వెంటనే కలుషితం అవుతున్నది. ఈ కలుషితాల వరద నదులను, చెరువులను కలుషితం చేస్తోంది. వాటి మీద ఆధారపడిన వ్యవసాయదారులు, మత్స్యకారులు నష్టపోతున్నారు. భూగర్భ జలాలను సైతం ఈ నగరం/ పట్టణం వ్యవస్థలు కలుషితం చేస్తున్నాయి. నగరం విస్తృతి పేరిట పట్టణాభివృద్ధి చట్టాలను అడ్డుపెట్టుకుని పల్లెలను ఒక నోటిఫికేషన్ ద్వారా కలుపుకుంటున్నారు. పల్లె ప్రజల సమ్మతి అవసరం లేదు. పల్లెలకు రక్షణగా ఉండే చట్టాలు ఈ 'సామ్రాజ్య' విస్తరణను అడ్డుకోలేకపోతున్నాయి. న్యాయ వ్యవస్థ కూడా పట్టణాల సామ్రాజ్య విస్తరణకు మద్దతు ఇస్తుంది. భారత రాజ్యాంగంలో 73, 74 సవరణ అధికరణాలు గ్రామాలు, పట్టణాలలో ప్రజాస్వామ్యబద్ధ స్థానిక పాలన కొరకు ఉన్నాయి. కానీ.. గ్రామాలు తమ ఉనికిని కాపాడుకునే చట్టాలు లేవు. గ్రామాలను పట్టణాలలో విలీనం చేసే హక్కు పట్టణాలకు కల్పించిన చట్టాలు, గ్రామాల సమ్మతి అవసరాన్ని విస్మరించాయి. ప్రభుత్వాలు, న్యాయ వ్యవస్థలు ఈ లోపాన్ని గుర్తించి, సవరించాలి.పట్టణాల విస్తరణ, వనరుల భక్షణ సామ్రాజ్యవాద ధోరణికి భిన్నంగా లేదు. ఒకప్పుడు బ్రిటిష్ సామ్రాజ్య విస్తరణకు అనేక దేశాల వనరులను దోపిడీ చేయడం, అనేక ప్రాంతాలను విలీనం చేసుకోవడం చరిత్రలో చూశాం. బ్రిటన్ తుపాకులను వాడితే, పట్టణాలు ఇప్పుడు మాస్టర్ ప్లాన్ ను ఒక ఆయుధంగా వాడుకుంటున్నాయి. పట్టణాలలో విలీనం అయినా.. పల్లెల గోస, పల్లెవాసుల కష్టం ఎవరికీ పట్టటం లేదు. పట్టణాలలో విలీనం అయిన తరువాత సౌకర్యాలు మెరుగుపడిన పల్లెలు చాల తక్కువ. భూమిలేని నిరుపేదల పరిస్థితి ఇంకా ఘోరం. పల్లె భూస్వాములు భూమి ధరలు పెరిగిన నేపధ్యంలో తమ ఆస్తులను పెంచుకున్నారు. కానీ.. చిన్న కమతందారులు ధరలు పెరిగిన మొదటి దశలోనే అమ్ముకుని ఆస్తులు పోగొట్టుకుని బికారులు అయినారు. అనేక అమాయక గ్రామీణ కుటుంబాలు మోసగాళ్ళ బారినపడి మొత్తం పోగొట్టుకున్నారు. విలీనం అయిన పల్లెలలో భూమి లేని కుటుంబాల సంఖ్య పెరిగింది. వారి నైపుణ్యానికి తగిన పని దొరకక వలసలు పెరిగాయి. పెంకుటిల్లు పోయి కాంక్రీట్ భవనాలు, రోడ్లు వచ్చాయి. మంచి నీళ్ళు, మురుగు నీరు వ్యవస్థలు ఏర్పడలేదు. వాహనాలు పెరిగాయి, కాలుష్యం వచ్చింది. తెలిసిన ముఖాలు తగ్గి కొత్త మొఖాలు రోజూ చూసుకునే పరిస్థితి వచ్చింది.

చుట్టరికాలు, బంధుత్వాలు, స్నేహాలు తగ్గి తమ ఊర్లోనే 'అపరిచితులు' అయ్యారు.వేడి ద్వీపం ప్రభావంతో పల్లెలలో పడాల్సిన వర్షం కూడా పట్టణాలలో మాత్రమే పడుతోంది. నగరాలలో పడిన వర్షపు నీటిని ఒడిసిపట్టుకునే పరివాహక వ్యవస్థ కాంక్రీటీకరణకు బలి అయ్యింది. నగరంలో పడ్డ ప్రతి వర్షపు చుక్క క్షణాలలో కలుషితం అవుతుంది. వర్షం వస్తే నగరాలలో తిట్టుకుంటారు. నగరవాసులకు నీళ్ళు నల్లాలోనే రావాలి. పైపుల ద్వారా పోవాలి. ఇంకే విధంగా వచ్చినా ఇబ్బంది పడతారు. చిరాకు ప్రదర్శిస్తారు. నగరాల్లో సహజ భూ భాగాన్ని కాంక్రీట్ మాయం చేస్తుంది. రోడ్లు, దట్టమైన భవనాలు, వేడిని గ్రహించి నిలుపుకునే ఇతర కాంక్రీట్ నిర్మాణాల వల్ల "అర్బన్ హీట్ ఐలాండ్స్" సంభవిస్తాయి. ఈ ప్రభావం వల్ల విద్యుత్ ఖర్చులు (ఉదా. ఎయిర్ కండిషనింగ్ కోసం), వాయు కాలుష్యం, ఉష్ణోగ్రతలు పెరిగి అనారోగ్యం పెరుగుతుంది. మరణాలు సంభవిస్తాయి.

నగరాలు ఉత్పత్తి కేంద్రాలుగా కాక వినిమయ కేంద్రాలుగా మారడానికి ఆధునిక ఆర్థిక వ్యవస్థ దోహదపడుతోంది. అందుకే.. పర్యావరణ మార్పులు, వాతావరణ మార్పుల మీద ఆలోచిస్తున్నవారు, నగరాల అభివృద్ధిని సహజ వనరుల మీద, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మీద దాడిగా భావిస్తున్నారు. భూతాపం తగ్గాలంటే, పర్యావరణం తిరిగి సమతుల్య స్థితికి రావాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేళ్ళూనుకోవాలి. గ్రామాలు బాగున్నప్పుడే దేశం సుస్థిరం అవుతుంది.

# రాష్ట్రంలో ధడ పుట్టిస్తున్న కండ్లకలక



వర్షాకాలం వచ్చిందంటే చాలు అనేక అనారోగ్య సమస్యలు వెంటాడుతాయ ముఖ్యంగా ఈ సీజన్ లో ఎక్కువగా మలేరియా, డెంగ్యూ, ఫ్లూతో పాటు కండ్లకలక కేసులు నమోదు అవుతుంటాయి. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో డెంగ్యూ, కండ్లకలక కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. గత పది రోజులుగా రెండు రాష్ట్రాల్లో వర్షాలు భారీ వర్షాలు కురవడం, ముఖ్యంగా తెలంగాణ లో అతి భారీ వర్షాలు పడడంతో ప్రజలు అంటువ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ అస్పత్రులతో పాటు ప్రవేట్ ఆస్పత్రులలో డెంగ్యూ కేసులు నమోదు అవుతుండగా గత లరెండు రోజుల నుండి కండ్లకలక కేసులు ఎక్కువ నమోదవు చున్నాయి

### ఈ వ్యాధి ఎలా సోకుతుందంటే..

సాధారణ బ్యాక్టీరియా లేదా వైరల్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఈ వ్యాధి సోకుతుందని , జలుబు కారకమైన వైరస్‌తో కూడా కండ్లకలక వస్తుందని కంటి నిపుణులు తెలుపుచున్నారు. వర్షాకాలం కావడంతో వాతావరణ పరిస్థితుల మార్పు వల్ల ఇన్‌ఫెక్షన్ సోకి కలక వస్తోందని, గాలిలో ఎక్కువగా ఉండే తేమ బ్యాక్టీరియాకు కారణమవుతోందని అంటున్నారు. కండ్లకలక అనేది చిన్న ఇన్‌ఫెక్షనే అయినప్పటికీ రోజువారీ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుందని , ఏ పని చేసుకోనీయ కుండా ఇబ్బంది పెడుతుందని వైద్యులు తెలుపుచున్నారు. గాలి ద్వారా సోకే ఈ బ్యాక్టీరియా వాతావరణంలో మురికి కాలుష్య కారకాలు పెరగడం వల్ల వ్యాప్తి చెందుతుందని సమాచారం.

### ఈ కండ్లకలక ను గుర్తించడం ఎలా.?

కంటి నుండి తరుచు నీరు కారడం, కంటి నొప్పి దురద, మంట రావడం , కంటి రెప్పలు వాపు, ఉబ్బడం, పడుకున్నప్పుడు కంటి రెప్పలు అంటుకొని ఉండడం వంటివి జరిగితే మీరు 'కండ్లకలక' వ్యాధికి గురైనట్లే

### కండ్లకలక వ్యాధికి గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలు.?

ఒకవేళ మీరు కండ్లకలక తో బాధపడుతుంటే కంటిని తరుచు నీటితో కడుక్కోవాలి. కండ్ల కలక వచ్చిన వారికి దూరంగా ఉండాలి. వాళ్ళు వాడిన వస్తువులు వాడరాదు. ఈ వ్యాధి వచ్చిన వారి టవల్స్, కర్చీఫ్‌లు ఇతరులు వాడకూడదు. కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడకూడదు. కండ్ల కలక వచ్చిన వాళ్ళు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. ఖనిజాలు, విటమిన్లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం మంచిది. ఆకు కూరలు, క్యారెట్లు, సిట్రస్ ఫ్రూట్స్ ఇతర పోషకాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే మంచిది.

### కండ్లకలక ఎప్పుడు వస్తుంది.?

కండ్ల కలక దీనినే పింక్ ఐ అని కూడా అంటారు. ముఖ్యంగా వానాకాలంలోనే కండ్ల కలక ఇబ్బంది పెడుతుంది. వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువ ఉండటంతో ఈ బ్యాక్టీరియా కళ్ళను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా కళ్ళు కండ్ల కలక బారిన పడతాయి.

### కండ్లకలక లక్షణాలు ఇవే..

కన్ను ఎరుపు లేదా గులాబీ రంగులోకి మారుతుంది.
కంటి దురద, అధికంగా నీరు కారుతుంది.
లైట్ల వెలుగును చూడ లేకపోతారు.
జ్వరం, తేలికపాటి గొంతు నొప్పి వస్తుంది.

### కండ్లకలక వస్తే ఏం చేయాలి..

కండ్లకలక వ్యాధి సోకితే వైద్యులను సంప్రదించాలి. కండ్లకు గోరువెచ్చటి కాపడాలు, మెత్తబరిచే కంటి మందు చుక్కలు, మంట నుంచి ఉపశమనం పొందడానికి అనెల్జెసిక్స్ వాడొచ్చు. అలాగే కాంటాక్ట్ లెన్స్ పెట్టుకోవాలి. మెత్తని, చెమ్మగా ఉన్న టవల్ తో కంటి స్రావాన్ని సున్నితంగా శుభ్ర పర్చుకోవాలి. యాంటిబయాటిక్స్, స్టెరాయిడ్స్ వాడొద్దు.

### కండ్ల కలక ఎందుకు వస్తుందంటే..

కండ్ల కలక వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, పారాసైట్ల పీడనం, అలర్జీల వల్ల వస్తుంది. అడెనోవైరస్ వంటి ఒక ప్రత్యేక వైరస్‌ల సమూహంతో ఈ సమస్య వచ్చే అవకాశాలున్నాయి. కండ్ల కలక అంటు వ్యాధి. ఈ వ్యాధి సోకి వ్యక్తి ఇతరులకు దూరంగా ఉంటు తరచు చేతులను శుభ్రం చేసుకోవాలి. వ్యాధి సోకిన వ్యక్తి తన చేతులతో కండ్లను తాకవద్దు. వ్యక్తిగత వస్తువులను ఇతరులతో పంచుకోవద్దు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

# రోజూ చేసే పనులే వెన్నునొప్పికి కారణాలు..


### - ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త!



మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన, సున్నితమైన భాగంగా వెన్నెముకును చెప్పొచ్చు. వెన్నెముకకు చిన్నపాటి గాయమైనా ప్రాణం విలవిల్లాడుతుంది. అలాగే రోజువారీ పనులపైనా ఈ ప్రభావం కనిపిస్తుంది. అయితే, వెన్నెముక సమస్యలను వెంటనే గుర్తించడం కష్టమే. ప్రాబ్లమ్ వచ్చిన తర్వాత తగ్గించడం అంత సులువు కాదు. అందుకే, మొదటి నుంచి జాగ్రత్తగా వ్యవహరిస్తే వెన్నెముక సమస్యలు రాకుండా కాపాడుకునే అవకాశం ఉంది. మనం ప్రతి రోజూ చేసే పనులే మన వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. ఆ పనులే మెల్లిమెల్లిగా వెన్నును కుంగదీస్తాయి. బరువులు ఎత్తడంతోపాటు వ్యాయామాలు చేయడమూ వెన్నుముకపై భారాన్ని పెంచుతాయి. ఈ నేపథ్యంలో రోజువారీ పనుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండటం తప్పనిసరి.

**ఎక్కువగా ఫోన్ వాడుతున్నారా?** : మొబైల్ ఫోన్ వినియోగం వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఎక్కువ సేపు తలను ఒకవైపే ఆన్చడం, మెడను పక్కకు వాల్చి ఫోన్ మాట్లాడటం, అతిగా గేమ్స్ ఆడటం వంటివి వెన్నుకు భారంగా మారతాయి. అందుకే ఫోన్ వాడకాన్ని తగ్గించండి. ముఖ్యంగా పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచండి. మొబైల్‌తో ఎక్కువ సేపు గడిపితే భవిష్యత్తులో మెడ, వెన్నెముక సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలి.

**హై హీల్స్ వేసుకుంటున్నారా?:** మహిళలు ఎక్కువగా హైహీల్స్ ధరించి నడవడానికి ఇష్టపడతారు. కానీ హైహీల్స్ వేసుకోవడం మంచిది కాదు. చాలా ప్రమాదకరం కూడా.. ఎక్కువ సేపు హైహీల్స్‌పై నడిచేవారికి వెన్ను అమరిక అదుపు తప్పుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో వెన్ను సమస్యలు తలెత్తుతాయి. హైహీల్స్‌కు బదులు ఫ్లాట్ చెప్పులు ధరించడమే మంచిది. మామూలు ఎత్తు ఉండే చెప్పులు వేసుకున్నా పెద్దగా ఇబ్బందులు ఉండవు.




**అధిక బరువులు ఎత్తొచ్చా?:** రోజూవారీ కార్యక్రమాల్లో భాగంగా ఒక్కోసారి అధిక బరువులు ఎత్తాల్సి ఉంటుంది. ముఖ్యంగా సంచులు, సూట్‌కేసులు మోస్తున్నప్పుడు ఒక చేత్తో పక్కకి వాలిపోవడం సహజమే. దీని వల్ల వెన్నెముక సమస్యకు దారితీయొచ్చు. వ్యాయమాలు చేసేప్పుడు కూడా ఇష్టానుసారంగా బరువులు ఎత్తొద్దు. ట్రైనర్ సూచనల మేరకే బరువులు ఎత్తాలి. పిల్లల స్కూల్ బ్యాగ్గులు సైతం ఎక్కువ బరువు ఉండకుండా చూసుకోవాలి. పిల్లల శరీర బరువులో 20 శాతం కంటే ఎక్కువ బరువు మోయకూడదు.



**ఎలా నిద్రపోతున్నారు?:** నిద్రలో పడుకొనే భంగిక సక్రమంగా ఉంటే వెన్నెముకకు సౌకర్యంగా ఉంటుంది. లేకపోతే వెన్నెముక అదుపుతప్పు తుంది. పడుకొనే భంగిమ సక్రమంగా లేకపోతే వెన్నెముకపై అదనపు ఒత్తిడి పెరిగి మెడ నొప్పి వస్తుంది. తలగడ ఎత్తు కూడా దీనిపై ఆధారపడి ఉంటుంది. ఎత్తైన తలగడ కాకుండా తక్కువ ఎత్తుతో ఉండే దిండులను వాడటం మంచిది. వీలైతే మోకాళ్ల కింద ఒక తలగడ పెట్టుకుంటే శరీరానికి హాయిగా ఉంటుంది. ఇంటి పనులు చేసేటప్పుడూ చాలా జాగ్రత్తగా ఉండాలి. వెన్నుపై భారం పడకుండా పనులు చేయడాన్ని అలవర్చుకోవాలి.



**ఎక్కువగా కూర్చుంటున్నారా?**: కార్యాలయాల్లో ఎక్కువ సేపు కుర్చీలకు అతుక్కుని ఉండేవారికి కూడా వెన్నెముక సమస్య తప్పదు. తప్పుడు భంగిమలో కూర్చుంటే వెన్నుముక అదుపు తప్పుతుంది. తుంటిపై ఎక్కువ భారం పడుతుంది. ఈ సమస్య రాకూడదంటే.. ప్రతి అరగంటకు ఒకసారి తల, మెడను కిందికి, పైకి, కుడి-ఎడమలకు తిప్పుతూ ఉండాలి. ఎక్కువసేపు కూర్చునేవారికి వారికి.. మెడ, వెనుక కండరాలు, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. వెన్నుభాగం కుర్చీకి నిటారుగా ఉండాలి. పాదాలు నేలను తాకాలి. ప్రతి అరగంటకు ఒకసారి లేచి అటూ ఇటూ తిరుగుతూ ఉంటే చాలా మంచిది.

**పోషకాహారం తీసుకోండి:** ఆహారపు అలవాట్లు బాగుంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందుకే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. కాల్షియం, ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే చాలా మంచిది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, అవకాడో వంటివి వెన్నుకు చాలా మేలు చేస్తాయి. ఈ లక్షణాలతో బాధపడుతు న్నారా?: నడిచేప్పుడు ఇబ్బందిగా ఉండటం, మూత్ర విసర్జన సమస్యలు, కాళ్లు, భుజాలు కదిపేందుకు ఇబ్బంది పడటం, తిమ్మిర్లు రావడం, స్పృహ కోల్పోవడం, తలనొప్పితోపాటు తీవ్రమైన మెడ నొప్పి లాంటితో బాధపడుతున్నారా? అయితే వెంటనే సంబంధింత డాక్టర్లను కలవాలి.

# రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో ఎన్.ఐ.ఆర్.టీ బృందం సమీక్ష



అమీర్ పేట్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర క్షయ శిక్షణ కేంద్రాన్ని నేషనల్ టీబీ రిసెర్చ్ కేంద్రం చెన్నైకి చెందిన ఇద్దరు సభ్యుల బృందం సోమవారం నాడు రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. ఈ బృందంలో డాక్టర్.శివకుమార్, ల్యాబ్ టెక్నిషియన్ దినేశ్ రాష్ట్ర క్షయ శిక్షణా కేంద్రంలో జరిగే వ్యాధి నిర్ధారణ పరీక్షలైన సిబినాట్, ట్రూనాట్, ఎల్.పి.ఏ, కల్చర్, పరీక్షల్లో నాణ్యత, ల్యాబ్ సిబ్బంది పనితీరును క్షుణంగా సమీక్షించారు. ఈ సందర్భంలో రాష్ట్ర క్షయ నియంత్రణాధికారి డాక్టర్.రాజేశం పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వార రాష్ట్రంలోని 33 జిల్లాల్లో చేపట్టిన క్షయ నిర్మూలన కార్యక్రమాన్ని, వ్యాధి నిర్ధారణ పరీక్షల పురోగతిని బృందం సభ్యులకు వివరించారు. ఈ పర్యవేక్షక బృందం సభ్యులు నాలుగు రోజుల పాటు పలు జిలాల్లో పర్యటించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల పురోగతిని సమీక్షించనున్నారని సమాచారం. అయితే క్షయ నిర్ధారణ పరీక్షలను చేసే ల్యాబ్ టెక్నిషియన్లకు పానెల్ టెస్ట్ నిర్వహించి వారి పనితీరును గుర్తస్తారని తెలిసింది.ఈ ప్యానెల్ టెస్ట్ లో ఒక సెట్ లో ఉండే ఐదు స్లైడ్స్ లో పాజిటివ్, నెగెటివ్ ఉంటాయని వాటిని చైన్నె నుండి తమతో తెచ్చిన స్లైడ్స్ ను ఇక్కడ పనిచేసే టెక్నికల్ సిబ్బంది ఒక్కొక్కరితో ఒక సెట్ స్లైడ్స్ ను మైక్రోస్కోపిక్ పరీక్ష నిర్వహించి వీరిచ్చిన ఫలితాలను వారి ఫలితాలతో పోల్చి చూస్తారు. దీంతో ల్యాబ్ టెక్నిషిన్ల పనితీరు తెలుస్తుందని బృందం సభ్యులు తెలిపారు. వీరు ప్రత్యేకంగా సిపినాట్, ట్రూనాట్ కేంద్రాలను పర్యవేక్షిస్తరని, అలాగే వరంగల్, ఆదిలాబాద్ లలో నూతనంగా ప్రారంభించిన కల్చర్ డి.ఎస్.టి (ఐఅర్ఎల్) ల్యాబ్ లను పర్యవేక్షించి పనితీరుపై సమీక్షించనున్నారని సమాచారం.

## పదవుల కోసమే దాసోజు అనుచిత వ్యాఖ్యలు

### రేవంత్ రెడ్డి నీ చీటికిమాటికి తిట్టినందుకే ఎమ్మెల్సీ పదవి



ఖైరతాబాద్ (ప్రశ్న న్యూస్) బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పదవుల కోసం నిరంతరం రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఖైరతాబాద్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిదేవ్ మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలోని కెసిఆర్, అగ్ర నాయకుల దృష్టిలో పడడం కోసమే ఆయన ఊడిగం చేస్తున్నారని నిరంతరం ప్రజా సమస్యలపై రేవంత్ రెడ్డి ఎల్లప్పుడు పోరాడడం దాసోజ్ శ్రవణ్ కు కనిపించడం లేదా అని విమర్శించారు. రేవంత్ రెడ్డిని బాగా తిట్టినందుకె కేసీఆర్ మిర్చి దాసోజు శ్రవణ్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్నారు. రేవంత్ రెడ్డి పుణ్యమా అని దాసోచ్ శ్రావణ్ కి ఎమ్మెల్సీ పదవి తగ్గిందన్నారు.

## అంబర్ పేట అసెంబ్లీ టికెట్ మహిళలకు కేటాయించండి

### 50 శాతం ఉన్న మహిళలకు అసెంబ్లీ లో ప్రాతినిధ్యం కల్పించండి

### అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలి: పద్మావతి డిపి రెడ్డి




అంబర్ పేట (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారని ప్రభుత్వ ఉద్యోగాల్లో అన్ని రంగాల్లో మహిళలకు సగభాగం హక్కులు ఉన్నాయని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం అసెంబ్లీ సీట్లు మహిళలకు కేటాయించాలని బాగ్ అంబర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మావతి డిపి రెడ్డి అన్నారు. రాజకీయాల్లో మహిళలు ఎదుగుతున్న తరుణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్రం వచ్చాక మహిళల గురించి ఎన్నో ప్రత్యేక చట్టాలు తీసుకువచ్చి మహిళ లు వంటింటి మహారాణులు కాదని రాజకీయాల్లో మహిళలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చి పురుషులతోపాటు సమానమైన హక్కులను కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుకుంటూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అంబర్ పేట అసెంబ్లీ టికెట్లు ను మహిళలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అంబర్ పేట నియోజకవర్గం లో పురుషుల కంటే ఎక్కువగా మహిళా ఓటర్లు ఉన్నాయని జంట నగరంలో మహిళా ఎమ్మెల్యేలు లేరని ఈసారి జంట నగరాల్లో మహిళలకు అధిక శాతం అసెంబ్లీ టికెట్ లు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో గ్రేటర్ హైదరాబాద్ కు మేయర్ డిప్యూటీ మేయర్ మహిళలు ఉండడం వారి ఘనతేనని ఈ సందర్భంగా పద్మావతి డిపి రెడ్డి అన్నారు. అంబర్ పేట అసెంబ్లీ బరిలో కెసిఆర్ ఆదేశిస్తే పోటీ చేస్తానని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తానని పద్మావతి డిపి రెడ్డి అన్నారు.

## వరద బాధితులకు నిత్య అవసర సరుకుల పంపిణీ



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో గల రామడుగు ప్రాజెక్ట్ గ్రామాన్ని మాజీ ఎమ్మెల్యే నిజాంబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ భూపతి రెడ్డి సందర్శించడం జరిగింది. రామడుగు ప్రాజెక్ట్ గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల వల్ల గ్రామంలో ఉన్న బొమ్మడి చెరువు, పోచమ్మ చెరువు ఆనకట్టలు తెగి. రైతుల పంటలు మొత్తం జలమయం అయ్యాయి. అలాగే గ్రామంలో నీరు చేరి.కొన్ని కుటుంబాలు. రోడ్డున పడ్డాయి వారి ఇండ్లలో నీరు చేరి వారి వంట సామాగ్రి మొత్తం తడిసిపోయి తినడానికి బియ్యం కూడా లేకుండా పూర్తిగా తడిసిపోయాయి వారికి బియ్యము ,నూనె పసుపు కారం పప్పులు అన్ని వంటసామాగ్రిలో సమకూర్చడం జరిగింది.అలాగే రామడుగు ప్రాజెక్ట్ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించడం జరిగింది పాఠశాలలో మొత్తం నీరు చేరి ఎక్కడికక్కడ పెచ్చులు ఊడిపోయి విద్యుత్ సరఫరా పూర్తిగా ఆగిపోయింది విద్యార్థులు తరగతి గదుల్లో చీకటిలో మగ్గుతున్నారు వెంటనే దనిని.విద్యాశాఖ ఉన్నత అధికారులకు కాల్ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్రాజ్.డి సి సి అధికార ప్రతినిధి చెలిమెల నరసయ్య. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి,రామడుగు ప్రాజెక్ట్ గ్రామ శాఖ అధ్యక్షులు.ఆనంద్ ధర్పల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు.రమేష్ నాయక్. రమణారెడ్డి ,నాయిడి రవి, రామడుగు ప్రాజెక్ట్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోనీ ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ నల్లసారిక హనుమంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అర్హులైన అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అతి ముఖ్యమైనవి అని ప్రజల క్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు ఆర్థికపరంగా అభివృద్ధి చెందడానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఎంపీపీ నల్ల సారిక హనుమంత్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ బాల్రాజ్ , సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, సురేందర్ గౌడ్, సంబేటి సుమన్ , తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు ముంపు ప్రాంతాలలో పర్యటించిన భద్రాచలం ఎమ్మెల్యే పోదేం వీరయ్యా



వాజేడు (ప్రశ్న న్యూస్ )ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం చీకుపల్లీ గ్రామములో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే పోదేం వీరయ్య పర్యటించారు వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముంపు ప్రాంతాల ప్రజలపట్ల నిర్లక్ష్యం గా వేవహరిస్తుంది 20 సంవత్సరాలుగా ముంపుకు గురై అనారోగ్యబారినపడుతునారు ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థము కానీ పరిస్థితులో వున్నారు ప్రతి ఎటా ముంపుకుగురై అడవిలోకి బాటపడుతున్నారు బ్రతుకునివాసంకోసం పారెస్టో గుడిసెలు వేస్తే పారెస్ట్ సిబ్బంది ప్రజలపై తప్పుడు కేసులు పెడుతున్నారు ఇంకా నాలుగు నెలలు దొర ఆటలు సాగుతాయి రానున్నది ఇందిరమ్మరాజ్జం రాబోయేఎన్నికలో ప్రజలు తగినగుణపాఠం చెప్పి కుటుంబ పాలనను తరిమి కొట్టబోతున్నారు భద్రాచలం నియోజకవర్గానికి ఆ రాముడి సాక్షిగా వేయి కోట్ల రూపాయలు ఇస్తా అనిచెప్పి వేయి రూపాయలుకూడా ఇంతవరకు ఇవ్వలేదు ఈ మాటలకారికి రోజులు దెగ్గరపడ్డాయి అన్నారు ఈకారెక్రమములో మండల అధ్యక్షులు వాసు బాబు సర్పంచు తల్లాడి ఆదినారాయణ పూనెం రాంబాబు బొల్లె దేనార్ధాను అంకాల చంటి మరియు పార్టీ నాయకులు హాజరైయ్యారు

## సమస్యలు తీర్చండి కార్పొరేటర్ శ్రావణ్ స్పందించిన జలమండలి ఎండి దాన కిషోర్



మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను తీర్చాలని మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ జలమండలి ఎండి దాన కిషోర్ ని కలిసి బలరాం నగర్, ఓల్డ్ నేరెడ్మేట్, కృపానంద్ అపార్ట్మెంట్, ఓల్డ్ మల్కాజ్గిరి తదితర ప్రదేశాలలో పెండింగ్ పైపలైన్స్ మంజూరు చెయ్యాలని కోరారు. వారిపై స్పందించిన ఎండి దాన కిషోర్ తన పెషిలో మాట్లాడి ఫైల్స్ తప్పించుకొని చూశారు.ఈ కార్యక్రమం లో బలరాం నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు నెల్సన్, జనరల్ సెక్రటరీ ఆధ్వట్ కుమార్, ఓల్డ్ నేరెడ్మేట్ నందు యాదవ్, రవి తదితరులు ప్లాగోన్నారు.

# ఆకట్టుకుంటున్న చిరంజీవి భారీ కటౌట్

**సూర్యాపేట** కొన్ని కొన్ని కటౌట్ లను చూసి నమ్మేయాలి డ్యూట్ అంటున్నారు సూర్యాపేట జిల్లాలోని చిరంజీవి అభిమానులు. “బోళా శంకర్” మూవీ రిలీజ్ సందర్భంగా.. హైద్రాబాద్ టూ విజయవాడ నేషనల్ హైవే పక్కన “మెగాస్టార్ చిరంజీవి” అతి భారీ కటౌట్ ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. చిరంజీవి పై తమ కున్న ప్రేమ,అనురాగాన్ని తాము ఈ కటౌట్ ద్వారా తెలియజేసామని అభిమానులు ఫీలవుతున్నారు. దీంతో.. హైదారాబాద్ - విజయవాడ హైవేపై.. మెగాస్టార్ చిరంజీవి భారీ కటౌట్ విశేషంగా ఆకట్టుకుంటోంది.

## పార్టీ మారే అలోచన లేదు

### - రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**సూర్యాపేట** తాను పార్టీ మారుతున్నాననీటూ వస్తున్న పుకార్లపై టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ తో పాటు సొంత పార్టీ నాయకులే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నాలుగు తరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న.. నాలాంటి వ్యక్తిపై దుష్ప్రచారం జరగడం దురదృష్టకరం. నా పుట్టుక కాంగ్రెస్.. చివరి శ్వాస వరకు కాంగ్రెస్ లోనే. ప్రజలు, కార్యకర్తలు ఎవరు దుష్ప్రచారాన్ని నమ్మొద్దు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరు సంప్రదించలేదు. కాంగ్రెస్ టికెట్ పై సూర్యాపేట నుంచే పోటీ చేస్తా. టికెట్ నాదే.. గెలుపు నాదే. నాన్ లోకల్ అని ప్రచారం కరెక్ట్ కాదు. గతంలో చంద్రబాబు.. టీఆర్ఎస్ ఆవిర్భావ సమాయంలో కేసీఆర్ రమ్మని కోరినా వెళ్ళలేదు. నాకు గ్రూపులు లేవు.. నాది కాంగ్రెస్ గ్రూపు.. సోనియా గ్రూపని అన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయాన్ని తొలగించవద్దు

### - కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి స్థానికుల మొర

**శంషాబాద్** హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో శంషాబాద్ మండలంలోని మదనపల్లి వద్ద పురాతన ఆంజనేయస్వామి ఆలయాన్ని తొలగించరాదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్థానికులు మొరపెట్టుకున్నారు. హైదరాబాద్ నుండి పాలమూరు పర్యటనకు బయలుదేరిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు శంషాబాద్ మండలంలోని మదనపల్లి వద్ద పురాతన ఆంజనేయ స్వామి ఆలయాన్ని పరిశీలించారు. ఈ మేరకు ఆలయాన్ని తొలగించరాదని గ్రామస్తులతో పాటు స్థానిక బిజెపి నేతలు కిషన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై నేషనల్ హైవే అథారిటీ అధికారులతో చర్చిస్తానని కిషన్ రెడ్డి గ్రామస్తులకు భరోసా ఇచ్చారు.

# హీరోలుగా మారిన ఎన్డీఆర్ఎఫ్ బృందం

**ములుగు** ములుగు జిల్లాను ముంచేత్తిన వరదల్లో చిక్కుకున్న అనేకమందిని కాపాడడంలో ఎన్ డి ఆర్ ఎఫ్, డి డి ఆర్ ఎఫ్, సిబ్బంది కృషి చేశారు. ప్రధానంగా ముత్యంధార జలపాతం సందర్శనకు వెళ్లి అడవిలో చిక్కుకున్న 88 మందితో పాటు జంపన్న వాగు సృష్టించిన జలవిలయంలో మునిగిన మేడారం కొండాయి గ్రామాల ప్రజల ప్రాణాలను వారు రక్షించగలిగారు. అత్యంత ప్రమాదకర స్థాయిలో వరదల్లో చిక్కుకున్న 57 మందిని వీరు రక్షించిన తీరు పలువురి మన్నలను అందుకుంది.

అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలను జిల్లా ఎస్పీ గౌస్ ఆలం విడుదల చేశారు. మేడారంలో ఈనెల 28న వరదల్లో చిక్కుకుని అనేకమంది అల్లాడిపోయారు. జంపన్న వాగు సమీపంలో ఉన్న విడిది షెడ్లలలో 20 మందిని తాడువాయి ఎస్సై ఓంకార్ తన బృందంతో , ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో తక్షణమే స్పందించారు.

ఇళ్లపై కప్పులు, చెట్ల కొమ్మలను ఆసరాగా చేసుకుని సాయం కోసం ఎదురుచూస్తున్న పలువురిని రక్షించారు. భారీ వరద అడ్డు తగులుతున్నా మొక్కవోని ధైర్యంతో బోటుని ముందుకు నడిపించి వారి ప్రాణాలను కాపాడారు. కొండాయిలో సుమారు 70 మందిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. మొత్తం వరదల్లో 16 మంది ప్రాణాలు కోల్పోగా 57 మంది ప్రాణాలను కాపాడిన ఎన్ డి ఆర్ ఎఫ్, డిడిఆర్ఎఫ్ సిబ్బంది హీరోలుగా మారారు...

# మాభూమి మా హక్కు

### - బడంగ్ పేట్ లో ధర్నా చేసిన దళితులు

**రంగారెడ్డి** రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ దావూద్ ఖాన్ కూడా సర్వేనెంబర్ 2 లో దళితులు గత 70 సంవత్సరాల నుంచి మేము సాగు చేసిన భూమిని మాకు హక్కు కల్పించకుండా బయట వారికి కేటాయిస్తున్నారని ఆందోళన చేస్తూ ధర్నా చేశారు. ఆడవారు చిన్న పిల్లలు అనీ చూడకుండా ఈ ధర్నాలో పాల్గొన్నారు..

ఈ కార్యక్రమంలో బిఎస్పీ పార్టీ నాయకులు గుడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలు క్రితం సాగు చేసే టైంలో కిస్తీ కట్టాలని పట్వారి పటేల్ మమ్మల్ని భూములు దున్నకుంట ఉండాలంటే కిస్తే కట్టాలంటూ చేయడంతో అప్పుడున్న దళితుల వద్ద డబ్బులు లేకపోయినా బంగారం పుస్తెలతాడు తాకట్టులో పెట్టి భూములకు కిస్తి కట్టేరని మా తల్లిదండ్రులు కష్టం చేసి ఇప్పటివరకు దీని కాపాడుకుంటూ వచ్చామని ఇప్పుడు మాత్రం మాకు కేటాయించకుండా మా భూములు బయట వారికి ఇస్తున్నారని ఆయన ఆరోపించారు మా భూములు మాకు ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఆందోళన తీరుతామని ఆయన అన్నారు.

# పేదల పక్షపాతి సీఎం జగన్మోహన్ రెడ్డి

### -రెండవసారి ముఖ్యమంత్రి పీఠాన్ని జగన్మోహన్ రెడ్డి రావడం ఖాయం

### -మూడోసారి ఎమ్మెల్యేగా సంజీవన్న రావడం ఖాయం

### వైసిపి సీనియర్ నాయకులు బి. సుధాకర్

ఓజిలి (ప్రశ్న న్యూస్)ప్రజా సంక్షేమానికి జగనన్న, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పెద్దపీట వేస్తున్నారని చరిత్ర ఉన్నంతకాలం ప్రజల మనసుల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేరు పదిలంగా ఉంటుందని వైసిపి సీనియర్ నాయకులు బి సుధాకర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మాట తప్పని, మడమ తిప్పని నేతగా, అన్ని వర్గాల వారికి చేరువై, ప్రజల ఆరాధ్యనాయకుడిగా సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పేరొందుతున్నారన్నారు.రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులు వున్నా ఇచ్చిన హామీలను నాలుగేళ్లలో పాలనా కాలంలో తొంభై ఐదు శాతం కుపైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కు దక్కుతుందన్నారు.యావత్ దేశం రాష్ట్రం వైపు చూసేలా, రాష్ట్రంలో అమలవుచున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు అనుసరించేలా ఆదర్శంగా పాలన సాగిస్తున్నారన్నారు.సంక్షేమ పథకాల అమలులో సీఎం జగనన్న రారాజుగా వెలుగొందుతున్నారని ఆయన అన్నారు.అర్హతే ఆధారంగా సంక్షేమ పథకాలును అందిస్తున్నారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల మైనారిటీ వర్గాలకు పెద్దపీట వేస్తూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సిఎం జగనన్న పాలన సాగుతోందని తెలిపారు.

అర్హత గల ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని,అభివృద్ధి సంక్షేమాన్ని చూసి ప్రజలంతా మరోసారి జగనన్నను సీఎంగా ఆశీర్వదించాలని ఆయన అన్నారు.

రోజున ఆంధ్రుల గుండెల గుడిలో కొలువై ఉన్న నాయకుడు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆయన సంక్షేమ పథకాలు ఆంధ్ర రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర రాష్ట్రాల సీఎంల టేబుళ్ల మీదకు వెళ్లాయి అని. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని వారు అన్నారు. మరో మూడు దశాబ్దాలు ఏపీలో సీఎం, వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కి తిరుగుండదు అని వారు అన్నారు.

రాష్ట్రంలో మహిళలు అన్నింటా అర్ధ భాగం కంటే అధికంగానే జగనన్న వారికి స్థానం ఇస్తున్నారని తెలిపారు.అతివలు ‘శైలపుత్రి’గా శక్తి వెలుగుతున్నారని . జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనతో ‘లలితాదేవి’గా బాలికలు ప్రకాశిస్తున్నారని, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇంగ్లిష్ మీడియం చదువులతో విజ్ఞానాన్ని సముపార్జిస్తూ ‘గాయత్రి’గా విరజల్లుతున్నారని అన్నారు . అమ్మ ఒడితో ‘చదువుల తల్లి’గా రాణిస్తున్నారు అని వైఎస్సార్ సంపూర్ణ పోషణ, గోరుముద్దతో ‘అన్నపూర్ణదేవి’ని తలపిస్తున్నారు అని మహిళలకు జగనన్న ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్ రెడ్డి ని సులూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య గెలిపించి రాష్ట్రం సూళ్లూరుపేట



నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపించాలని వైసిపి సీనియర్ నాయకులు బి సుధాకర్. సులూరుపేట నియోజకవర్గ, ఓజిలి మండలం ప్రజలను కోరారు.

# అయ్యా న్యాయం ఎక్కడ.?

**రెండు వర్గాల ఘర్షణపై వన్ సైడ్ గేమ్ ఆడిన ఆత్మకూర్ పోలీస్ అధికారులు**

**కొలనుభారతి అమ్మవారి ఆర్చి కొరకు పోరాడుతున్న 18 మంది పైన అక్రమ కేసులు**

**కొత్తపల్లి శివాపురం శ్రీ శ్రీ కొలను భారతి అమ్మవారికి తీవ్ర అసంతృప్తి**








ఆత్మకూరు కొత్తపల్లి (ప్రశ్న న్యూస్ ) నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివాపురం గ్రామానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వయంభుగా వెలిచిన శ్రీ శ్రీ కోలను భారతి అమ్మవారు దేవి ఆలయానికి ఎన్నో ఇతర ప్రాంతాల నుంచి వందలాది భక్తులుగా తరలి వస్తుంటారు, అక్కడికి వచ్చే భక్తులుసరేనా దారి తెలియక అవచాట్లు పడుతూ అమ్మవారి ఆలయానికి సరైన దారి లేక అటుగా ఓ చిన్న గ్రామం వైపు సింగరాజుపల్లి గ్రామానికి వెళ్లి స్థానికులు ఇచ్చిన వివరంతో మళ్ళీ వెనక్కు రావడం జరుగుతుంది, ఇలా వేలవక్తులు ఇబ్బందులు పడుతున్నారని, అక్కడ నివసిస్తున్న స్థానికులు, భక్తులు పడే ఘోష చూస్తూ, ఆ గ్రామంలో నివసిస్తున్న స్థానికులు గ్రామ పెద్దలు, మత భేదాలు లేకుండా, అమ్మవారి ఆలయానికి ఏదో ఒకటి చేయాలని, ఆ గ్రామ పెద్దలు నిర్ణయించుకున్నారు, పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కొలను భారతి అమ్మవారి ఆలయానికి సరైన దారి లేదని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, ఆవేదన వ్యక్తం చేశారు, ఇది తెలుసుకున్న ఆ గ్రామ పెద్దలు, కొలనుభారతి ఈవో దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది, కొలనుభారతి ఈవో కి సమాచారం చేరవేసిన తర్వాత, అమ్మవారి ఆలయానికి 5 కిలోమీటర్లు దూరంలో ఉంది కాబట్టి, మాకు సంబంధం ఉండదు అని తేల్చేశారు, మా ఊరు గ్రామ పెద్దలు పంచాయితీ పెట్టుకొని, ఐదు కిలోమీటర్ల దూరంలో ఒక ఆర్చి నిర్మాణం చేస్తే అలాగే ఆ దారి అమ్మవారి ఆలయానికి వెళ్లడానికి సులువుగా ఉంటుందని భావించి అక్కడ ఒక ఆర్చి నిర్మించాలని ఏకభవించారు, 10,6,2023 నాడు శివపురం గ్రామ బస్టాండ్ లో స్థలంలో ఉదయం 9 గంటలకు భూమి పూజ చేయడం జరిగింది, గ్రామ పెద్దలుఆ ఊర్లో నివసించే స్థానికులు కలిసిచేశారు,ఆర్చి నిర్మాణానికి పెద్దగా నిలిచిన,షేక్ బాబు భాష షాప్ దగ్గర అలాగానే నిర్మలమ్మ లక్ష్మీదేవి కాశి బోయిన సవరమ్మ భూమి పూజ చేయడం జరిగింది, లింగస్వామి గౌడ్ ఇంటి దగ్గర



ఉన్న, ఓ ఖాళీ స్థలంలో అమ్మవారి ఆర్చి నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది, లింగస్వామి గౌడ్ఆయన అనుచరులు కలిసి, శ్రీ శ్రీ కొలను భారతి అమ్మవారి ఆలయానికి భూమి పూజ చేస్తున్న ఆడవారిని, ఇక్కడ ఎలా భూమి పూజ చేస్తారు అని, లింగస్వామి గౌడు, నీ చానకి నీచమైన మాటలతోటి, అక్కడ ఉన్న వాళ్లందర్నీ, తిట్టడమే కాకుండా, అక్కడే ఉన్నా రాళ్లను తీసుకొని అలాగే రాడ్ల తోటి కర్రలతోటి లింగస్వామి గౌడ్ ఆయన అనుచరులు, దాడి చేయడం జరిగింది, అక్కడ ఉన్న ఆడవారిని కొన్ని ప్రైవేట్ పాట్లల్లో టచ్ చేసి కించపరిచేలా చేశాడు, అక్కడే నివసిస్తున్న కొంతమంది ముస్లిం మైనార్టీలని మత కలహాలు రెచ్చగొట్టి, ఎలాగైనా ఆర్చి నిర్మాణాన్ని ఆపాలని, లింగ స్వామి గౌడ్ అనే వ్యక్తి ఇంతటి దిగజారాడని, ఈ ఘటన చూసిన హిందువులు కొలను భారతి అమ్మవారు భక్తులు, వాపోతున్నారు, ఇలా ఆడవారిపైకి మారణ ఆయుధాలతోటి గడ్డపారతోటి తాడికి పాల్పడడం చాలా బాధాకరమని, అందులో సాక్షాత్తు కొలంబరతి అమ్మవారికి ఆర్చి నిర్మాణానికి ఇంతటికి దిగజారడం ఏంటి, హిందూ సంఘాలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఖాళీ స్థలాలలో లింగస్వామి గౌడ్ అధికారమేంటి అని అంటున్నారు,

అక్కడ కొంతమంది కొత్తపల్లి పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు ఇవ్వగా, అందరినీ అదుపులోకి తీసుకొని, విచారించారు, లోకేష్ గౌడ్ అనుచరులు ఆయన కలిసి కత్తులతో గడ్డపారలతో దాడికి వచ్చారని కేసు నమోదు చేశారు, ఇందులో లింగస్వామి గౌడ్ అనే వ్యక్తికి రాజకీయపరంగా బలం ఉండడంతో, ఆ ఊరు స్థానికులు పెట్టిన కేసుని నమోదు కాకుండా 50 రోజులు ఎస్సై హుస్సేన్ భాష, పారితోషికం అందాకా లింగస్వామి గౌడ్ వైపు మొఖు చూపించాడు, అదే కాగా అవినీతికి పాల్పడి ముక్కు తిప్పలు పెట్టడం జరిగింది, ఆ ఊరు గ్రామ పెద్దలపై కేసు ఫిరాయించి వాళ్ల పైన కేసు పెట్టడం జరిగింది 323,506, ఐపీసీ సెక్షన్ 34 కింద నమోదు చేసారు

## అంగన్వాడీలకు మహిళా చట్టాలపై అవగాహన సదస్సు




**జగిత్యాల** మహిళల రక్షణకై, వారి చట్టాలపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల పై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించ వలసిన తీరుపై, షీ టీం యొక్క పనితీరు గురించి పట్టణంలోని ఇస్లాం పుర అంగన్వాడీ టీచర్లులకు అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా షి టీం, సిసిఎస్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళల రక్షణకై వారిపై జరుగు నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీ టీం పని చేస్తుందని అన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీం నెంబర్ కి 8712670783 సంప్రదించాలని అన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు.ఈ అవగాహన లో తెలుసుకున్న సైబర్ నేరాల నివారణ,మహిళా చట్టాలపై,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు తీసుకోవాలసిన చర్యల పై అంగన్వాడీలకు వచ్చే పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ ఎస్.ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్పైవాలీబెగ్, మహిళా కానిస్టేబుల్ లు,అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించండి

**- కలెక్టర్ డా. జి. సృజన**



**కర్నూలు :** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు.×సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య స్వీకరించారు

కార్యక్రమంలో డిఆర్ఓ నాగేశ్వరరావు, జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.×ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ లను నాణ్యతతో గడువులోగా పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ అయిన వాటికి సరైన రీతిలో ఎండార్స్మెంట్లు ఇచ్చి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్లను సకాలంలో పరిష్కరించే అంశం పై దృష్టి సారించి గ్రీవెన్స్ లను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని అన్నారు.

## నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారుల బాల్యాన్ని పరిరక్షిద్దాం



**కర్నూలు** నులిపురుగుల నివారణ ద్వారా చిన్నారుల బాల్యాన్ని పరిరక్షించేందుకు గాను ఆగస్టు 10వ తేదిన నులి పురుగుల నివారణ మందులు అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేలా వైద్య, అనుబంధ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.×సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం అనంతరం నులిపురుగుల నివారణ పై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.×ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు నిర్వహించడం జరుగతుందన్నారు. అందులో భాగంగా మొదటి విడత మార్చి 14వ తేదిన నిర్వహించడం జరిగిందని, అదే విధంగా ఆగస్టు 10వ తేదిన అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు (ప్రభుత్వ మరియు ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులకు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు అందజేయాలన్నారు. అందుకు గాను 1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నులి పురుగుల వల్ల ఆహారం జీర్ణం కాకపోవడం, రక్తహీనత తదితర అనారోగ్య రుగ్మతలు వచ్చే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారులకు అల్బెండజోల్ మాత్రలను అందజేయాలన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తిని మెరుగు పరచడంతో పాటు చదువు పై ఏకాగ్రత మెరుగవుతుందని రాష్ట్రీయ బాల స్వాస్థ్య (ఆర్బిఎస్కే) కో-ఆర్డినేటర్ డా.హేమలత జిల్లా కలెక్టర్ కు వివరించారు. ముఖ్యంగా ఈ నులిపురుగులు అపరిశుభ్రమైన ఆహారం, కలుషితమైన నీరు తీసుకోవడం వల్ల నులి పురుగులు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. ఒకవేళ ఆగస్టు 10వ తేది పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఆగస్టు 18వ తేది కూడా సదరు మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదన్నారు. మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండలజోల్ మాత్రలు తీసుకున్న పిల్లలు స్కూల్లోనే ఉండాలన్నారు, వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే 108, 104 సిబ్బందిని అందుబాటులో ఉండాలన్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అందజేయాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం చిన్నారుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం మన అందరి బాధ్యతని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. అందుకుగాను అవసరమైన పోస్టర్లు, ఆడియో, దృశ్య మాధ్యమల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.×సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఎంహెచ్ఓ డా.రామ గిడ్డయ్య, డిఈఓ రంగారెడ్డి, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి ఉమమహేశ్వరి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంజినీరింగ్ రెండో విడత

# సీట్లు కేటాయింపు..

**- కొత్తగా 7,417 మంది విద్యార్థులకు సీట్లు కేటాయింపు..**

**85.47 శాతం సీట్లు భర్తీ...**



**హైదరాబాద్ :** ;తెలంగాణలో ఇంజినీరింగ్ రెండో విడుత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఇందులో 85.47 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. రెండో విడుతలో కొత్తగా 7,417 మంది విద్యార్థులకు సీట్లు కేటాయించారు. ఇక 25,148 మంది విద్యార్థులు తమ సీట్లను మార్చుకున్నారు. రెండో విడుత సీట్ల కేటాయింపుల తర్వాత 12,013 సీట్లు మిగిలాయి. నాలుగు యూనివర్సిటీలు, 28 ప్రయివేటు కాలేజీల్లో మొత్తంగా 32 ఇంజినీరింగ్ కాలేజీల్లో 100 శాతం సీట్లు నిండాయి. సీట్లు పొందిన విద్యార్థులు ఆగస్టు 2వ తేదీ లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని కన్వీనర్ సూచించారు. ఆగస్టు 4వ తేదీ నుంచి తుది విడుత కౌన్సెలింగ్ ప్రారంభం కానుంది.కంప్యూటర్ సైన్స్, ఐటీ సంబంధిత కోర్సుల్లో 94.40 శాతం సీట్లు భర్తీ కాగా, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో 78.03 శాతం, సివిల్, మెకానికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో 43.48 శాతం, ఇతర ఇంజినీరింగ్ కోర్సుల్లో 60.02 శాతం సీట్లు భర్తీ అయ్యాయి.

**సెల్ఫ్ రిపోర్టింగ్ ఇలా..** ఇంజినీరింగ్ సీట్లు పొందిన విద్యార్థులు వెబ్సైట్ నుంచి అలాట్మెంట్ ఆర్డర్ను డౌన్లోడ్ చేసుకోవాలి. అలాట్మెంట్ ఆర్డర్లో పేర్కొన్న ఫీజును క్రెడిట్ కార్డు లేదా డెబిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్లైన్లో చెల్లించాలి. ఆ తర్వాత సీటు కన్ఫర్మేషన్ అవుతుంది. అయితే ట్యూషన్ ఫీజు చెల్లించే విద్యార్థులు.. వారి తల్లిదండ్రుల ఖాతా నుంచి చెల్లిస్తే మంచిదని సూచించారు. ఎందుకంటే.. రీఫండ్ చేసేందుకు సులభంగా ఉంటుందని తెలిపారు.

## సత్వరమే ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారించాలి

**- అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర్**

**- ప్రజావాణి ఫిర్యాదులు 15**



**జగిత్యాల** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, టి.ఎస్. దివాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 15 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం** త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషపూజ జరిపించబడతుంది. ప్రతి మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా)ఈ కార్యక్రమం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 21 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పూజాదికాలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను బడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, పలు ఫలోదకాలతోనూ హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం,బ్రహ్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరుగుతుంది.పురుషసూక్తం, వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్థ సమర్పణ, విశేష పుష్పార్చనలు జరిపించబడుతాయి. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించారు. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. భక్తులు సేవారుసుమును లిలిలి.బతీతిబజీతిశ్రీజీటవలజీబబిష్ట్రజీనిజీఎ.నీతీణ లేదా జీజూబివఎజూశ్రీవబ.జీజూ.ణనీల.తిని ద్వారా చెల్లింపు చేయవచ్చు. నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం. చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు.అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టిన శనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది.

అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది.ఈ పరోక్షసేన ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైల టి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చు.

## సూర్యాపేట జిల్లాలో విషాదం

**- ట్రాక్టర్ డ్రైవర్ కు మూర్ఛ..ఇద్దరు మృతి**



**సూర్యాపేట** సూర్యాపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అర్వపల్లి మండలం, పరసాయిపల్లి గ్రామంలో రామలింగయ్య అనే ట్రాక్టర్ డ్రైవర్ పొలం దున్నుతుండగా.. ఫిట్స్ తో డ్రైవర్ సీట్లోనే మృతి చెందాడు. అదే సమయంలో.. పొలం గట్టు మీదున్న మల్లయ్య అనే రైతు మీదకి ఫుల్ వీల్ తో ఉన్న ట్రాక్టర్ ఒక్కసారిగా దూసుకెళ్లడంతో.. మల్లయ్య అనే రైతు సైతం మృతి చెందాడు. దీంతో.. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థ సారథి దంపతులు



**జగిత్యాల** రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థ సారథి దంపతులు, కుటుంబ సభ్యులు సోమవారం రోజున కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత కమిషనర్ దంపతులకు ఆలయ అర్చకులు పూర్ణుంభంతో స్వాగతం పలికారు. వేద మంత్రాలతో పూజా కార్య క్రమాలు నిర్వహించి, ఆశీర్వచనం, ప్రసాదం అందజేశారు.అనంతరం బేతాళ దేవాలయం ను సందర్శించి పూజలు నిర్వహించారు. కమిషనర్ కు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, డీపీఆర్వో ఎన్.భీమ్ కుమార్, రెవెన్యూ, దేవాదాయ అధికారులు స్వాగతం పలికారు. మొదట పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.

# అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నంలో బీఆర్ఎస్

నిర్ణయాలు తీసుకోనుంది. హైదరాబాద్ చుట్టూ ఏర్పాటు చేసిన నాలుగు టిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రులకు స్వయం ప్రతిపత్తి కల్పించే తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్%--%2022 బిల్లును కూడా మంత్రివర్గం చర్చించి ఆమోదించనుంది.

**ఉద్యోగులకు వరాలు**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) ఏర్పాటు, ఆర్టీసీ ఉద్యోగులకు వేతన సవరణ, వర్షాలు, వరదలతో జరిగిన నష్టం, సహాయ.. పునరుద్ధరణ చర్యలు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, ఆసరా పింఛన్ల పెంపు తదితర అంశాలపై కూడా సోమవారం జరగనున్న మంత్రివర్గ భేటీలో చర్చించే అవకాశముందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సింగరేణి కాలరీస్ సంస్థకు బంజారాహిల్స్‌లోని ఎన్‌బీటీ నగర్‌లో వెయ్యి చదరపు గజాల ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు విక్రయించే ప్రతిపాదనను కూడా కేబినెట్ ఎజెండాలో చేర్చారు. విద్యుత్ కొనుగోళ్ల బకాయిల చెల్లింపు, ట్రాన్స్‌మిషన్ చార్జీల చెల్లింపునకుగాను పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పీఎఫ్‌సీ), రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ), బ్యాంకుల నుంచి ట్రాన్స్‌కో సేకరించనున్న రూ.5 వేల కోట్ల రుణాలకు పూచీకత్తుపై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

**200 ఎకరాలు వేలం**

బుద్వేల్‌లో ఉన్న దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూములను హెచ్ఎండీఏ ద్వారా వేలం వేసే ప్రతిపాదనలపై కేబినెట్ చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించి పంపిన నాలుగు బిల్లులపై పలు వివరణలను కోరుతూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వాటిని ప్రభుత్వానికి తిప్పి పంపారు. గవర్నర్ అడిగిన వివరణలకు సమాధానమిచ్చే విధంగా ఈ బిల్లుల్లో మార్పులు చేస్తూ రూపొందించిన ముసాయిదాలపై చర్చించే ప్రతిపాదనను కేబినెట్ ఎజెండాలో చేర్చారు. ఆగస్టు 3 నుంచి చేపట్టే అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై కూడా చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు వ్యతిరేకంగా తీర్మానం చేసే అవకాశం ఉన్నట్టు తెలిసింది.

# ఏపీ అప్పుల చిట్టా విప్పిన కేంద్రం

బదులిచ్చారు.ఏపీలో గత టీడీపీ ప్రభుత్వం ముగిసి వైసీపీ ప్రభుత్వం వచ్చే నాటికి ఉన్న అప్పు.. 2019 మార్చి నాటికి రూ.2,64,451 కోట్లు అని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. అలాగే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అప్పులతో కలిపి ఇప్పుడు ఆ సంఖ్య రూ.4,42,442 కోట్లకు చేరుకున్నట్లు నిర్మల వెల్లడించారు. అంటే వైసీపీ సర్కార్ ఈ నాలుగేళ్లలో చేసిన అప్పు రూ.1,77,991 కోట్లుగా నిర్మల పార్లమెంటు సాక్షిగా మరోసారి తేల్చేశారు.అంతటితో ఆగకుండా మరిన్ని వివరాలు కూడా ఆమె వెల్లడించారు. ఏపీ అసెంబ్లీ ఎఫ్ఆర్బీఎం పరిమితిని పర్యవేక్షిస్తుందని నిర్మల తెలిపారు. ఈ లెక్కన ఆర్థిక సంఘం సిఫార్సులకు లోబడే ఏపీ అప్పులు ఉన్నట్లు ఆమె తేల్చిచెప్పారు. ఏపీ ఆర్థిక పరిస్థితి ఎఫ్ఆర్బీఎం పరిమితిలోనే ఉందని నిర్మల స్పష్టం చేశారు. దీంతో ఏపీలో ఇన్నాళ్లు విపక్షాలు ప్రభుత్వం అప్పుల్లో మునిగిపోయిందంటూ చేస్తున్న ఆరోపణలు ఒట్టివేనని తేలిపోయాయి.

# మణిపూర్ ఘటనపై సీరియస్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) మణిపుర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో ఆ రాష్ట్ర పోలీసుల నిర్లక్ష్యంపై సుప్రీంకోర్టు తీవ్ర స్థాయిలో మండిపడింది. మహిళలపై జరిగిన ఈ ఘటన అత్యంత భయంకరమైందని అమానవీయకరమైందని పేర్కొంది. ఈ ఘటనలో మణిపూర్ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రశ్నల వర్షం కురిపించింది. ఘటన జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ దాఖలు చేసేందుకు 14 రోజుల సమయం ఎందుకు పట్టిందో చెప్పాలని మణిపూర్ పోలీసులను ప్రశ్నించింది. ఈ నేపథ్యంలోనే మణిపూర్ ఘటన బాధితులకు న్యాయం దక్కాలన్న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ దానికి ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మణిపూర్‌లోని మహిళలపై జరిగిన దారుణాలపై సుప్రీం కోర్టులో ఇప్పటికే పలు పిటిషన్లు దాఖలు కాగా వాటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ ప్రారంభించింది. ఈ సందర్భంగా మణిపూర్ పోలీసుల తీరును తీవ్రంగా తప్పుపట్టింది. ఎఫ్ఐఆర్ నమోదుకు 14 రోజులు పట్టిందా అంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలని నిలదీసింది.

ఈ సందర్భంగా ఆయుధాలు కలిగి ఉన్న అల్లరి మూకకు ఇద్దరు మహిళలను అప్పగించిన మణిపూర్ పోలీసులే ఈ కేసు దర్యాప్తు చేయడాన్ని తాము కోరుకోవడంలేదని ఈ సందర్భంగా ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ఘటనపై సమగ్ర విచారణ కోసం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. అందులో మహిళా జడ్జిలతో పాటు పలువురు నిపుణులు సభ్యులుగా ఉంటారని తెలిపింది. తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది.మణిపూర్ ఘటన విచారణ సందర్భంగా మణిపూర్ పోలీసులపై సుప్రీంకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. ఇంతటి ఘోరమైన సంఘటన మే 4 వ తేదీన జరిగితే పోలీసులు ఏం చేస్తున్నట్టు అని ప్రశ్నించింది. ఘటన జరిగిన తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు 14 రోజులు ఎందుకు ఆగారని నిలదీసింది. ఆ ఘటన జరిగిన నెల రోజుల తర్వాత (జూన్ 24న) దాన్ని మేజిస్ట్రేట్ కోర్టుకు ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారని వరుస ప్రశ్నలు సంధించింది. పోలీసులే ఇద్దరు మహిళలను అల్లరి మూకకు అప్పగించినట్టు మీడియాలో వార్తలు వచ్చాయని దీంతో ఈ కేసును రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేయడానికి వీలు లేదని పేర్కొంది.ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వేసిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకు కొంత సమయం కావాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి కోరారు. దీనిపై స్పందించిన సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఘటన జరిగి 3 నెలలు అయిందని గుర్తు చేసింది. ఇప్పటికే సమయం మించిపోతోందని అన్నీ కోల్పోయిన బాధిత మహిళలకు వెంటనే న్యాయం అందాల్సిన అవసరం ఉందని తెలిపింది. ఇదే సమయంలో మణిపూర్‌లో ఇప్పటివరకు నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతోపాటు మణిపూర్ ఘటనల్లో బాధిత కుటుంబాలకు ఏ రకమైన సాయం అందుతుందో చెప్పాలని సుప్రీంకోర్టు ప్రశ్నించింది.

ఈ కేసులో సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో జరిగిన విచారణ సందర్భంగా బాధిత మహిళల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ఈ ఘటనపై ఏ విషయాన్ని ప్రభుత్వం దాచిపెట్టడం లేదని.. విచారణను సుప్రీం కోర్టు పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని తుషార్ మెహతా తెలిపారు. ప్రభుత్వం తీసుకునే చర్యలను బట్టి కోర్టు జోక్యం చేసుకోవాలా లేదా అనేది ఆధారపడి ఉంటుందని ధర్మాసనం వెల్లడిస్తూ విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. ఈ కేసులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాదనలు విన్న తర్వాత.. మణిపూర్‌లో పరిస్థితిని పర్యవేక్షించడానికి ప్రత్యేక కమిటీ వివరాలను వెల్లడించనున్నట్టు సుప్రీంకోర్టు తెలిపింది.

# గ్రామాల్లో సమగ్ర సర్వే, పట్టణాల్లో డిజిటల్ లైబ్రరీలు

ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలని సీఎం జగన్ అధికారుల్ని ఆదేశించారు. నివేదికల ఆధారంగా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. స్వయం ఉపాధి కార్యక్రమాల్లో మహిళలకు చేయూతనిచ్చి నడిపిపించడం అన్నది చాలా కీలకమన్నారు. ఆగస్టు 10న మహిళలకు సున్నావడ్డీ కార్యక్రమం నిధులు విడుదల చేస్తామన్నారు.జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం కింద గ్రామాల్లో సర్వేపైనా సీఎం సమీక్ష చేశారు. 10,943 గ్రామాల్లో ఇప్పటికే డ్రోన్స్ సర్వే పూర్తి అయిందని అధికారులు తెలిపారు. సర్వే పూర్తయిన తర్వాత ఆయా గ్రామాల్లో భూ హక్కుపత్రాలు ఇస్తున్నామన్నారు.జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం విశిష్టమైనదన్న సీఎం ప్రతి గ్రామ సచివాలయంలో సర్వేయర్‌ను నియమించడంవల్ల ఈ ప్రాజెక్టు సజావుగా ముందుకు సాగుతోందన్నారు. అలాగే గ్రామ సచివాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ సేవలు కూడా ప్రారంభించిన ఘనత మన రాష్ట్రానికే దక్కుతుందన్నారు. అలాగే జగనన్న కాలనీలపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం ఆదేశించారు. మౌలిక సదుపాయాలు దగ్గరనుంచి ప్రతి అంశంలోనూ ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు.

జగనన్న కాలనీలను ఆహ్లాదంగా, పరిశుభ్రంగా ఉంచేందుకు అన్ని చర్యలూ తీసుకోవాలన్నారు. లక్షల సంఖ్యలో ఇళ్లు కడుతున్నందున మౌలిక సదుపాయాలు విషయంలో రాజీ పడొద్దన్నారు. అపరిశుభ్రతకు ఈ కాలనీలను నిలయంగా మారకూడదని, అందుకనే కాలనీలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టంచేశారు. ఈ పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# హైదరాబాద్‌కు వరాలు, భారీ ప్రాజెక్టుల ప్రకటన

వరకూ (విజయవాడ మార్గంలో) మెట్రో మార్గాన్ని విస్తరిస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. నిజామాబాద్ మార్గంలో జేబీఎస్ నుంచి కండ్లకోయ (ఓఆర్ఆర్) వరకూ విస్తరిస్తామని వివరించారు. ఇప్పటికే రాయదుర్గం నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకూ పనులకు శంకుస్థాపన జరిగిందని, అక్కడి నుంచి కొత్తూరు మీదుగా షాద్ నగర్ వరకూ మెట్రో మార్గాన్ని విస్తరిస్తామని చెప్పారు. శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి కందుకూరు వరకూ మెట్రోను పొడిగిస్తామని వివరించారు. ఇటు వరంగల్ మార్గంలో తార్నాక నుంచి యాదాద్రి జిల్లా బీబీ నగర్ వరకూ, ఉప్పల్ నుంచి ఈసీఐఎల్ వరకూ మెట్రో లైనును పొడిగిస్తామని వివరించారు.

**రూ.60 వేల కోట్లతో**

ఈ మొత్తం పొడిగింపులు అన్నీ రూ.60 వేల కోట్లతో చేపడతామని మంత్రి కేటీఆర్ వివరించారు. ఇంతకుముందు నిర్ణయించిన 101 కిలో మీటర్లకు అదనంగా ఈ కొత్త మెట్రో రైలు పొడిగింపులు ఉంటాయని చెప్పారు. రాబోయే మూడు లేదా నాలుగు ఏళ్లలో ఇవి పూర్తి చేయాలని, సమగ్ర ప్రాజెక్టు నివేదికలను తయారు చేయాలని మున్సిపల్ శాఖను కేసీఆర్ ఆదేశించినట్లుగా మంత్రి కేటీఆర్ తెలిపారు.

**డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లు**

జేబీఎస్ నుంచి తూంకుంట వరకూ ఒక డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ (ఒక లెవెల్ లో వాహనాలు వెళ్లేలా, మరో లెవెల్ లో మెట్రో రైలు వెళ్లేలా) ఏర్పాటు చేయడానికి కేబినెట్ నిర్ణయించింది. పాతబస్తీలో మెట్రో కూడా పూర్తి చేస్తామని వివరించారు. ఓఆర్ఆర్ చుట్టూ మెట్రో వ్యవస్థను కూడా నిర్మిస్తామని వివరించారు. పాట్నీ నుంచి కండ్లకోయ వరకూ మరో డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించినట్లుగా కేటీఆర్ చెప్పారు. ఈ మార్గంలో కంటోన్మెంట్ ఏరియాలో భూములు కూడా సేకరించాల్సి ఉన్నందున ఆ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించినట్లుగా వివరించారు.

**2024 తర్వాత కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వమే**

ఈ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుందని ఆశిస్తున్నట్లుగా కేటీఆర్ చెప్పారు. అన్ని నగరాల్లో మెట్రో పొడిగింపులకు కేంద్రం సహకరించినట్లుగానే తమకు సాయం చేస్తుందని అనుకుంటున్నట్లుగా చెప్పారు. ఒకవేళ కేంద్రం సాయం చేయకపోయినా తాము ఆ పనులన్నీ పూర్తి చేస్తామని అన్నారు. 2024 ఎన్నికల తర్వాత కేంద్రంలో ఎలాగూ సంకీర్ణ ప్రభుత్వం వస్తుంది కాబట్టి, అందులో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుంది. అప్పుడు రాష్ట్రానికి కావాల్సిన సహకారం అందుతుంది అని మంత్రి కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు షాక్

అర్హత లేదంటూ మహబూబ్‌నగర్‌కు చెందిన రాఘవేంద్రరాజు అనే వ్యక్తి పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. రాఘవేంద్ర రాజు పిటిషన్‌పై విచారించిన ప్రజాప్రతినిధుల న్యాయస్థానం కీలక ఆదేశాలు జారీ చేసింది. అఫిడవిట్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన మంత్రి శ్రీనివాస్ గౌడ్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని న్యాయస్థానం ఆదేశించింది. మంత్రితో పాటు నలుగురు ఐఏఎస్ అధికారులపైన కూడా కేసులు పెట్టాలని సూచించింది. ఎన్నికల కమిషన్‌కు సంబంధించి స్టేట్, సెంట్రల్ అధికారులపైన, రిటర్నింగ్ అధికారులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయాలని సూచించింది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఓ మంత్రిపై ఎఫ్ఐఆర్ నమోదు కానుండటం ఇదే తొలిసారి కావటం గమనార్హం. మరోవైపు ఈ పిటిషన్‌ను కొట్టేయాలంటూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హైకోర్టును ఆశ్రయించగా తాజాగా చుక్కెదురైంది. ఈ పిటిషన్ మీద విచారణ చేసిన ధర్మాసనం ఎన్నికల అఫిడవిట్ ఆధారంగానే విచారణ చేసింది. అఫిడవిట్, ఆధారాలను కోర్టుకు సమర్పించాలని పిటిషనర్‌ను ధర్మాసనం ఆదేశించింది. కోర్టు విచారణపై మీడియాకు ఎలాంటి సమాచారం షేర్ చేసుకోవద్దని ఆదేశించింది.

**గంగుల కమలాకర్ పిటిషన్‌పై కూడా** 2018 ఎన్నికల సమయంలో అఫిడవిట్‌లో గంగుల కమలాకర్ తప్పుడు వివరాలు ఇచ్చారంటూ బండి సంజయ్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషనర్‌ను క్రాస్ ఎగ్జామ్ చేసేందుకు అనుమతి ఇచ్చింది. రిటైర్డ్ జిల్లా న్యాయమూర్తి శైలజతో కమిషన్ ఏర్పాటు చేసిన హైకోర్టు ధర్మాసనం.. ఆగస్టు 12 నుంచి 17 వరకు క్రాస్ ఎగ్జామినేషన్ పూర్తి చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ ఆగస్ట్ 21కి వాయిదా వేసింది.

# ఏ బాధ్యతలు అప్పగించినా పని చేసా

నుండి సంజయ్‌ని తప్పించి, కిషన్ రెడ్డికి అప్పగించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత బండి సంజయ్‌కు అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన నేపథ్యంలో పార్టీ సీనియర్ నేత రాధమోహన్ అగర్వాల్‌తో కలిసి నడ్డాను కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో తాను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. కేంద్రంలో బీజేపీని మూడోసారి అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామన్నారు.

# ప్రాజెక్ట్ ల సందర్శనకు చంద్రబాబు

చంద్రబాబు షెడ్యూల్ ఫిక్స్ అయ్యింది. ఇతర మిగిలిన జిల్లాల్లో సాగునీటి ప్రాజెక్టుల వద్దకు వెళ్ళి ఆయా ఆయకట్టు పరిధిలోని రైతులతో మాజీ సీఎం చంద్రబాబు మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోనున్నారు.

అధికార వైసీపీ అలర్ట్ చంద్రబాబు ప్రాజెక్ట్ ల టూర్ పేరుతో యాత్ర చేపడుతుండటంతో రాజకీయంగా రానున్న విమర్శలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్రమత్తం అయ్యారు. రాయలసీమ పరిధిలోని జిల్లాల్లోని వైసీపీ నాయకులను పార్టీ నాయకత్వం అలర్ట్ చేసింది. చంద్రబాబు చేసే రాజకీయ విమర్శలు, రైతులను అడ్డుగా పెట్టుకొని చేస్తున్న ఆరోపణల పై ఎప్పటికప్పుడు కౌంటర్ ఇవ్వాలని పార్టీ శ్రేణులకు వైసీపీ హై కమాండ్ నుంచి ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. తప్పుడు సమాచారంతో ఇష్టానుసారంగా రైతులను అడ్డుగా పెట్టుకొని విమర్శలు చేసి, ప్రభుత్వం బురద చల్లే కార్యక్రమాలను అడ్డుకునేందుకు నిజమైన సమాచారాన్ని సిద్ధం చేయాలని పార్టీ శ్రేణులకు వైఎస్ఆర్ సీసీ రాష్ట్ర నాయకత్వం సూచనలు చేసింది.

# ప్రభుత్వంలో టీఎస్ ఆర్టీసీ విలీనం

తీసుకుంది. టీఎస్ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించనున్నట్టు సర్కారు ప్రకటించింది.. 43, 373 మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం సుదీర్ఘంగా సాగిన కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కేటీఆర్ వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించే బిల్లును ఆగస్టు మూడో తేదీ నుంచి ప్రారంభం కానున్న ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి కేటీఆర్ వివరించారు. ఈ మేరకు సంబంధిత నేతలకు, అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలిచ్చినట్టు తెలిపారు. ఈ అంశానికి సంబంధించిన విధివిధానాలపై సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు.విలీనంపై ఆర్టీసీ ఎండి సజ్జనార్ స్పందిస్తూ “తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ)ని ప్రభుత్వంలో విలీనం చేయాలని రాష్ట్ర కేబినేట్ నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయం. సంస్థలోని దాదాపు 43 వేల మంది సిబ్బంది శ్రమకు దక్కిన గౌరవం ఇది. ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేస్తోన్న సిబ్బంది శ్రమను గుర్తించి వారిని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్నరాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్‌ఆర్టీసీ కుటుంబం తరపున కృతజ్ఞతలు. సీఎం కేసీఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ నిర్ణయంతో సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజా రవాణా వ్యవస్థను తెలంగాణలో మరింతగా ప్రజలకు చేరువ చేస్తారని ఆశిస్తూ వీసీ సజ్జనార్” అని ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ట్వీట్ చేశారు.

# వాలంటీర్స్ వండర్స్-ఎపిసోడ్ ఇన్ఫినిటీ

వృద్ధురాలిని అక్కడ వాలంటీర్ గా పని చేస్తున్న వెంకటేష్ అనే వ్యక్తి దారుణంగా హతమార్చాడు. హత్యకు గురైన 73 సంవత్సరాల వృద్ధురాలు వరలక్ష్మి నిర్వహిస్తున్న షాపులో, గత కొంతకాలంగా పార్ట్ టైం వర్కర్ గా వెంకటేష్ పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో ఆమెను వెంకటేష్ హతమార్చాడు. విషయం తెలిసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వరలక్ష్మీ ముఖంపై దిండుతో అదిమి ఊపిరాడకుండా చేసి ఆమెను హత్య చేసినట్టుగా క్లూస్ టీం ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది.రాత్రి వృద్ధురాలి ఇంటికి వెంకటేష్ వచ్చి వెళ్లినట్టు సీసీ కెమెరాల్లో రికార్డయింది. పెందుర్తి పోలీసులు ఘటనా స్థలంలో క్లూస్ టీమ్ తో ఆధారాలను సేకరిస్తున్నారు. ఆమె ఒంటిపై ఉన్న బంగారం కోసమే వెంకటేష్ ఈ హత్య చేసినట్టుగా భావిస్తున్నారు. నిందితుడిని పట్టుకోవడం కోసం పోలీసులు గాలింపు చర్యలను చేపట్టారు.ఇదిలా ఉంటే మృతురాలిని హతమార్చిన వెంకటేష్ వైసిపి ప్రభుత్వం నియమించిన గ్రామ వాలంటీర్ కావడంతో వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ జనసేన సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడుతుంది. తాజాగా జనసేన నాయకుడు చేసిన ఒక పోస్ట్ ని రీ ట్వీట్ చేసిన పవన్ కళ్యాణ్ సైతం వైసీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. వాలంటీర్స్ వండర్స్ - ఎపిసోడ్ ఇన్ఫినిటీ అంటూ, వాలంటీర్స్ చేసేవి అనంతమని పేర్కొన్నారు. పెందుర్తి లో 72 ఏళ్ల వృద్ధురాలిని బంగారం కొట్టేయడం కోసం హత్య చేసిన “వాలంటీర్ వెంకట్”, అంటూ వాలంటీర్లను మళ్ళీ టార్గెట్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల స్ఫూర్తితో హత్య చేశాడా మీ సేవ రత్న వైయస్ జగన్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నించారు. జగన్ మాట్లాడిన వీడియో కు తాజాగా జరిగిన దారుణ ఘటన వీడియో లింక్ చేసి పోస్ట్ చేశారు.

# ఓఆర్ఆర్ పై వాహనాల వేగం పెంపు

ప్రమాణాలను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, తాజాగా వాహనాల వేగం పెంపు నిర్ణయం తీసుకున్నారు. వేగ పరిమితిని 100 కి.మీ నుంచి 120 కి.మీ.కి పెంచుతున్నట్టు నోటిఫికేషన్ జారీ చేశారు. పోలీసులతో మంత్రి కేటీఆర్ సమావేశమై విధివిధానాలపై చర్చించిన అనంతరం ఈ నోటిఫికేషన్ జారీ చేశారు.

**వేగ పరిమితి వివరాలు**

**1, 2వ లేన్లలో గరిష్ఠ వేగం 120 కి.మీ**
**భారీ వాహనాలు ప్రయాణించే 3, 4 లేన్లలో గరిష్ఠ వేగం 80 కి.మీ**
**ఓఆర్ఆర్ పై కనీస వేగ పరిమితి 40 కి.మీ**
**ఓఆర్ఆర్ పై పికప్ లు, డ్రాపింగ్ లు, పార్కింగ్ చేస్తే చర్యలు**

# జిల్లాలో ఓటర్ల సర్వే వేగవంతం

**మచిలీపట్నం** కృష్ణా జిల్లా కలెక్టరేట్ స్పందన కార్యాలయంలో కలెక్టర్ రాజాబాబు మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 21 నుండి ఓటర్ల సర్వే కార్యక్రమం జిల్లాలో వేగవంతంగా జరుగుతుంది. జిల్లాలో 3 82,575 గృహాలు ఉండగా 44, 50 9 పరిశీలించారు. 10 లక్షల 20 వేల 600 మంది ఓటర్లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఈ సర్వేలో ప్రవేటి వ్యక్తులు కానీ వాలంటీర్లు కానీ ఉండరాదు. ఆగస్టు 20 లోపు ఓటర్ల సర్వే కార్యక్రమం ముగిస్తుందని అన్నారు.

# నాణ్యమైన విద్య మా బాధ్యత


**- సర్పంచ్ దారిశెట్టి రాజేష్**



**కోరుట్ల** ఒకప్పుడు సర్కార్ బడులంటే శిథిలమైన భవనాలు.. పెచ్చులు రాలే పైకప్పులు.. తరగతి గదుల్లి పగిలిపోయి గచ్చులు తలుపులు లేని మరుగుదొడ్లు అందరికీ కనిపించేవి.. అలాంటి పాఠశాలలు తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాఅమలు చేస్తున్న మన ఊరు– మనబడి తో అన్ని వసతులు సమకూరుతున్నామని మండలంలోని మాదాపూర్ గ్రామ సర్పంచ్ దారిశెట్టి రాజేష్ అన్నారు.. సోమవారం మండలంలోని మాదాపూర్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేశారు.. విద్యార్థుల సర్వంతో ముఖాభివృద్ధి ,అభ్యసనను ప్రభావితం చేసే అంశాల్లో ముఖ్యమైనది విద్య మాత్రమే అని ,అందుకేరాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నేడు అందిస్తున్నారన్నారు.. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులు, పాఠశాల భవనాలు,తరగతి గదులు ఆకర్షణీయంగా ఉంటే విద్యార్థులకు ఇష్టపడుతారని, ఇలా అన్ని సౌకర్యాలు కల్పించడం ద్వారా విద్యార్థులకు చదువుపై ఆసక్తినిపెంచుతాయన్నారు. అందుకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాడిశెట్టి రాజేష్ ఉపసర్పంచ్ మల్లారెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ వెల్లుల్ల శేఖర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు

# ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు శ్రీవారి పుష్కరిణి మూత

**- భక్తులకు షవర్ల ద్వారా పుణ్యస్నానాలు చేసే ఏర్పాటు**



**తిరుమల** తిరుమలలో శ్రీవారి ఆలయం వద్ద గల పుష్కరిణిలో నీటిని పూర్తిగా తొలగించి పైపులైన్ల మరమ్మతులు, సివిల్ పనులు చేపట్టేందుకు గాను ఆగస్టు 1 నుండి 31వ తేదీ వరకు పుష్కరిణిని మూసివేస్తారు. ఈ కారణంగా నెల రోజుల పాటు పుష్కరిణి హారతి ఉండదు. పుష్కరిణి మరమ్మతుల కోసం మొదటి పది రోజుల పాటు నీటిని తొలగిస్తారు. ఆ తరువాత పది రోజులు మరమ్మతులు ఏవైనా ఉంటే పూర్తి చేస్తారు. చివరి పది రోజులు పుష్కరిణిలో నీటిని నింపి పూర్తిగా సిద్ధం చేస్తారు. పుష్కరిణిలోని నీటి పిహెచ్ విలువ 7 ఉండేలా చూస్తారు. టీటీడీ వాటర్ వర్క్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ పనులు చేపడతారు. శ్రీవారి భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు వీలుగా పుష్కరిణి పైభాగంలో టీటీడీ షవర్లు ఏర్పాటు చేసింది. భక్తులు వీటిని వినియోగించుకోవాలని కోరుతోంది.

## మున్సిపాలిటీ అభివృద్ధికి

# ప్రతి ఒక్కరు సహకరించాలి

**- మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి**

**నందికొట్కూరు :** అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఆ దిశగా సీఎం జగన్ అనేక పథకాలను అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిపారని నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూర్ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముందుగా మున్సిపాలిటీ అభివృద్ధి పనులపై సమీక్షించి మాట్లాడారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. నందికొట్కూర్ పట్టణంలోని 29 వార్డులలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పలు అంశాలపై మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు చర్చించారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తీసుకోవాలని, స్పెషల్ శానిటైజర్ డ్రై చేపట్టుట గురించి, 29 వార్డులలో ప్రత్యేక నిధులతో డ్రైనేజీ. సిసి రోడ్లు మరియు తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు వివిధ అభివృద్ధి పనులపై సర్వసభ్య సమావేశంలో చర్చించి వాటిని పరిష్కరించే విధంగా ఆమోదం తెలిపారు. ఇంటింటికీ శుద్ధి చేసిన మిషన్ భగీరథ నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో. మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి మున్సిపల్ కమిషనర్ కిషోర్ మేనేజర్ మంజునాథ గౌడ్ ఆర్వో విజయలక్ష్మి టౌన్ ప్లానింగ్ అధికారి బాలమద్దయ్య కౌన్సిలర్లు లాలు అశోకు కృష్ణ చాంద్ బాష చిన్న రాజు అబ్దుల్ నాయబ్ తదితరులు పాల్గొన్నారు



# ఇదొక కొత్త అనుభవం

వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో సక్సెస్‌ఫుల్‌గా కెరీర్‌ను కొనసాగిస్తున్నది మిల్కీబ్యూటీ తమన్నా. ఈ భామ రజనీకాంత్ సరసన నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్' త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ చిత్రంలోని 'నువ్ కావాలయ్య' అనే పాట ట్రెండింగ్‌లో ఉంది. ఇటీవల జరిగిన చిత్ర ఆడియో వేడుకలో ఈ పాటను పర్‌ఫార్మ్ చేసింది తమన్నా. వరుస సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో సక్సెస్‌ఫుల్‌గా కెరీర్‌ను కొనసాగిస్తున్నది మిల్కీబ్యూటీ తమన్నా. ఈ భామ రజనీకాంత్ సరసన నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్' త్వరలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ చిత్రంలోని 'నువ్ కావాలయ్య' అనే పాట ట్రెండింగ్‌లో ఉంది. ఇటీవల జరిగిన చిత్ర ఆడియో వేడుకలో ఈ పాటను పర్‌ఫార్మ్ చేసింది తమన్నా. ఆమె చేసిన నృత్యాలకు యువత ఫిదా అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ పాట గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది తమన్నా. 'నటిగా నా సుదీర్ఘ కెరీర్‌లో సరికొత్త అనుభవమిది. ఈ పాట ఇంతమందికి నచ్చడం, సోషల్‌మీడియాలో ట్రెండింగ్‌లో ఉండటం చాలా ఆనందంగా ఉంది. ఈ పాటలో నేను చేసిన డ్యాన్స్ కెరీర్‌లోనే బెస్ట్ అని అభిమానులు ప్రశంసిస్తున్నారు. 'జైలర్' పక్కా తమిళ చిత్రం. ఇక్కడి నేటివిటీతో కనిపిస్తుంది. అయితే కథలో ఉండే అంశాలు మాత్రం పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని మెప్పిస్తాయి' అని తమన్నా పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగులో చిరంజీవి సరసన 'భోళా శంకర్' చిత్రంలో నటిస్తున్నది. ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకురానుంది.

# మలయాళం సినిమా 'నయట్టు' ఆధారంగా

## - కోటబొమ్మాళి పిఎస్ తెలుగు మూవీ




మలయాళం సినిమా 'నయట్టు' ఆధారంగా నిర్మాత బన్నీ వాసు తెలుగులో తీస్తున్న సినిమాకి 'కోట బొమ్మాళి పిఎస్ అని పేరు పెట్టారు. ఇందులో శ్రీకాంత్, వరలక్ష్మి శరత్‌కుమార్, రాహుల్ విజయ్ , శివాని రాజశేఖర్ ప్రధాన పాత్రలలో కనిపిస్తారు. మలయాళం సినిమాలో రాజకీయాలకి, పోలీసులకి మధ్య జరిగే ఒక సంఘర్షణ లాంటి కథ. ఈ కథని తెలుగు ప్రేక్షకులకి అనుగుణంగా మార్చి గతంలో 'జోహార్', 'అర్జున ఫాల్గుణ' చిత్రాలను రూపొందించిన తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటుడు శ్రీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. అలాగే వరలక్ష్మి శరత్‌కుమార్ కూడా ఇంకో ప్రత్యేక పాత్రలో నటిస్తోంది. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ ఇంకో రెండు ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. ఈరోజు ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ ప్రకటించారు. చిత్రం కోసం 'కోట బొమ్మాళి పి.ఎస్' అనే ఆసక్తిని రేకెత్తించే టైటిల్‌ని లాక్ చేసి, శ్రీకాంత్, రాహుల్ విజయ్ మరియు శివానీ రాజశేఖర్‌లను పోస్టర్ లో రివీల్ చేసారు. బన్నీ వాస్, విద్యా కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మించారు. మలయాళం సినిమాలో చాలా సంఘర్షణ ఉంటుంది. అందులో తమ రాజకీయ ప్రాబల్యం కోసం అవసరం అయితే పోలీసులను ఏ విధంగా వాడుకున్నారు, ఒక చిన్న సంఘటన ఎటువంటి సంఘర్షణకి దారితీసింది అనేది మలయాళం సినిమాలో బాగా చూపించారు. అయితే దీనిని తెలుగులో ఎంతవరకు మార్చి చూపించగలిగాడు అనేదే ఆసక్తికరం. కోటబొమ్మాళి అనే వూరు శ్రీకాకుళం జిల్లాలో వుంది. ఈ సినిమా టైటిల్ కూడా అదే పేరుతో పెట్టి తీశారు. ప్రతీ పాత్రలోనే ఒక ఇంటెన్స్ ఉంటుంది. అయితే ముందుగా ఈ సినిమాని పెద్ద నటులతో అనుకున్నారు, కానీ తరువాత చిన్న బడ్జెట్ సినిమాగా తీశారని తెలిసింది. ఈ సినిమా పోస్టర్ ఆసక్తికరంగా వుంది.

# శ్యాంబాబు పాత్రకు అనూహ్య రెస్పాన్స్

## - నటుడు పృథ్వీ ఆనందం



పవన్‌కల్యాణ్, సాయిధరమ్ తేజ్ నటించిన 'బ్రో' చిత్రంలో శ్యాంబాబు పాత్ర పోషించిన పృథ్వీ మరోసారి ఆ పాత్ర గురించి స్పందించారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన సక్సెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ 'శ్యాంబాబు పాత్రకు ఇంతగా స్పందన వస్తుందని ఊహించలేదు. 'పృథ్వీగారు ఎందుకండీ మీ క్యారెక్టర్ ఇంత వైరల్ అయింది' అని సముద్రఖని అడిగారు. సినిమాలో మంచి ఉందండీ, టైమ్ వ్యాల్యూ, హ్యూమన్ ఎమోషన్స్ ఉన్నాయి. అందుకే ఇంత కనెక్ట్ అయిందని చెప్పాను. టైమ్ ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పలేం.. ఎంత సంపాదించిన చివరికి మట్టిలోకే వెళ్లాలి, ఉన్న సమయంలో ఆనందంగా ఉండాలి' అని ఈ చిత్రంలో చెప్పిన పాయింట్ అందరికీ కనెక్ట్ అయింది. బీరువా నిండా అన్ని డ్రెస్‌లు పెట్టుకున్నవ్ ఒక్కటీ వేసుకోవు అని మా కుటుంబ సభ్యులు అంటే.. నిన్నటి నుంచే ఆ బట్టలు వేసుకోవడం మొదలుపెట్టా. ఈ సినిమా చూశాక టైమ్ వాల్యూ బాగా తెలిసింది. నేను కల్యాణ్‌గారితో మూడు సినిమాలు చేశా. ఈ సినిమాకు వచ్చిన స్పందన మాత్రం మాటల్లో చెప్పలేను. ఇదొక పొలిటికల్ కాంట్రవర్సీ అయింది. సినిమా చూసిన చాలామంది 'ఏంటండీ మీ సినిమాలో ఏపీ మంత్రిని డీగ్రేడ్ చేశారట' అని అడిగారు. ఆ మంత్రి పేరు అంబటి రాంబాబు అని చెప్పగానే అతనెవరో నాకు తెలీదు. తెలియని వాడి గురించి నేనెందుకు చేస్తాను. అతన్ని ఇమిటేట్ చేయడానికి అతనేమీ ఆస్కార్ సాధించిన నటుడు కాదు' అన్నాను. 'ఒక బాధ్యతలేని, పనికి మాలిన వెధవ బారుల్లో పడి తాగుతుంటాడు. అమ్మాయిలతో డాన్స్ చేస్తుంటాడు. ఈ సినిమాలో ఇదీ మీ పాత్ర అని సముద్రఖని చెప్పారు. దర్శకుడు చెప్పిందానికి నేను న్యాయం చేశాను. అంబటి రాంబాబు క్యారెక్టర్ చేయాల్సిన అవసరం నాకు. ఇప్పుడు ఎక్కడ చూసిన ఆ పాత్ర గురించే టాపిక్ నడుస్తోంది. శ్యాంబాబు పాత్రకు ఇంత మైలేజ్ వస్తుందని అనుకోలేదు. ఈ సినిమా తర్వాత నేను కూడా చాలా మారాను. టైం లేదనకూడదు, అహంకారం ప్రదర్శించకూడదు వంటివి నేర్చుకున్నా. నేను ఉండే ప్రాంతంలో 70 ఏళ్లు పైబడిన ఎందరో 'మంచి సినిమా చేశారండీ! టైమ్ వాల్యూ చెప్పారని' ప్రశంసిస్తున్నారు. ఈ సినిమాతో నా లెక్కలు కూడా మారాయి. మధ్యలో సినిమాలు వదిలి నేను బయటకు వెళ్లా. మళ్లీ వెనక్కి వచ్చి చేసిన చిత్రమిది. ఈ సినిమాకు నాకు పాత రోజుల్లాగా మంచి రెమ్యునరేషన్ ఇచ్చారు నిర్మాత. ఈ అవకాశం ఇచ్చిన దర్శకనిర్మాతలకు కృతజ్ఞతలని అన్నారు.


# విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటిస్తున్న తాజా చిత్రానికి టైటిల్ ను ప్రకటించారు మేకర్స్. విఎస్11 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ మూవీకి 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' పేరును ఖరారు చేశారు. తాజాగా టైటిల్ తోపాటు మూవీ గ్లింప్స్ కూడా మేకర్స్ విడుదల చేశారు. 'మేము గోదారోళ్ళం.. మాట ఒకటే సాగదీస్తాం.. తేడాలొస్తే నవ్వుతూ నరాలు లాగేస్తాం' అంటూ విశ్వక్ సేన్ చెప్పే పవర్ ఫుల్ డైలాగ్ తో ప్రారంభమైన గ్లింప్స్ ఆకట్టుకుంటోంది. ఇందులో విశ్వక్ సేన్ లుంగీ కట్టుకొని ఊర మాస్ అవతార్ లో కనిపిస్తున్నారు. రాత్రిపూట లారీల్లో అక్రమంగా సరకు తరలించడం, గోదావరి పరిసరాలు, యాక్షన్ సన్నివేశాలతో మూవీపై గ్లింప్స్ ఆసక్తిని పెంచేసింది. ÷–రీకరా స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్ పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కృష్ణ చైతన్య రచనతోపాటు దర్శకత్వం వహిస్తున్నారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల నేపథ్యంలో జరిగిన కథతో రూపొందుతున్న ఈ సినిమాలో విశ్వక్ సేన్ కు జోడీగా నేహా శెట్టి నటిస్తున్నారు. క్రూరమైన ప్రపంచంలో సామాన్యుడి నుంచి సంపన్నుడిగా ఎదిగిన వ్యక్తిగా విశ్వక్ సేన్ ఈ చిత్రంలో కనువిందు చేయనున్నారు. ఈ సినిమాలో 'రత్నమాల' అనే కీలక పాత్రలో అంజలి నటిస్తున్నారు. యువన్ శంకర్ రాజా ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు. ఈ సినిమా 2023, డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# భగవంత్ సింగ్ కేసరి

## - ఊరమాస్ పాట కోసం ప్లాన్




బాలయ్య కెరీర్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. పదేళ్ల కింద వరకు బాలయ్య సినిమాలు రూ.50 కోట్ల మార్క్ టచ్ చేసిన దాఖలాలే లేవు. అలాంటిది ఇప్పుడు వంద కోట్లు కూడా సునాయసంగా కొట్టేస్తున్నాడు. ఇక మార్కెట్ పరంగానూ బాలయ్య క్రేజ్ ఇప్పుడు మాములుగా లేదు. ప్రస్తుతం బాలయ్య చేస్తున్న భగవంత్ కేసరి సినిమాకు ఏకంగా వంద కోట్ల రేంజ్‌లో బిజినెస్ జరుగుతుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ ప్రేక్షకుల్లో మాములు అంచనాలు క్రియేట్ చేయలేవు. పైగా బాలయ్య తన ఏజ్‌కు తగ్గ పాత్ర పోషించనుండటంతో అందరిలోనూ ఎక్కడలేని ఆసక్తి నెలకొంది. దసరా డేట్‌ను లాక్ చేసుకున్న ఈ సినిమా అదే స్పీడ్‌తో షూటింగ్ పూర్తి చేస్తున్నారట. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త మాత్రం బాలయ్య ఫ్యాన్స్‌నే కాదు సగటు సినీ ప్రేమికుడుని కూడా ఎగ్జైట్ చేస్తుంది. అదేంటంటే.. ఈ సినిమాలో ఓ ఊర మాస్ బీట్‌ను ప్లాన్ చేస్తున్నారట. దీని కోసం రామోజీ ఫిలిం సిటీలో ఓ భారీ సెట్‌ను కూడా రూపొందించారట. ఈ పాటలో బాలయ్యతో కలిసి కాజల్, శ్రీలీల కూడా చిందులేయనున్నారట. అంతేకాకుండా ఇప్పటివరకు వచ్చిన మాస్ బీట్ సాంగ్‌లను కొట్టేవిధంగా ఈ పాట ఉండనుందట. అంతేకాకుండా దంచవే మేనత్త కూతురు బిట్‌ను కూడా ఈ పాటలో యాడ్ చేయనున్నట్లు తెలుస్తుంది. బాలయ్యతో మాస్ సాంగ్.. అది కూడా కాజల్, శ్రీలీలతో అంటే థియేటర్‌లు దద్దరిల్లడం ఖాయం.

# అంతకుమించిన ప్రేమ




అగ్ర కథానాయిక సమంత ఏడాది పాటు సినిమాలకు బ్రేక్ తీసుకోబోతున్న విషయం తెలిసిందే. మయోసైటిస్ చికిత్స కోసం అమెరికా వెళ్లనుందని తెలిసింది. ప్రస్తుతం విదేశీ విహారంలో ఉన్న ఈ భామ సోషల్‌మీడియాలో చేసిన తాజా పోస్ట్ ఆసక్తికరంగా మారింది. నాగచైతన్యతో విడాకుల అనంతరం తన సోషల్‌మీడియా ఖాతాలో ప్రేమకు సంబంధించిన చాలా పోస్ట్‌లు చేసింది సమంత. తాజా ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో 'ఈ ప్రపంచంలో మనల్ని ద్వేషించి మనుషులు చాలా మంది ఉంటారు. అలాగే మాటలతో బాధపెట్టే వాళ్లు కూడా ఉంటారు. కానీ ఈ లోకంలో మనం ఊహించిన దానికంటే ఎక్కువ ప్రేమే దొరుకుతుంది' అంటూ ఓ కొటేషన్ షేర్ చేసింది. ఈ తాజా పోస్ట్‌తో సమంత ఎవరి ప్రేమలోనైనా పడిందా అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. విజయ్ దేవరకొండతో కలిసి సమంత నటించిన 'ఖుషి' చిత్రంలో సెప్టెంబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది.



# ఓ మై గాడ్ సినిమా విడుదలకు అడ్డంకి

## సెన్సార్ బోర్డు అభ్యంతరాలతో వాయిదాపడే ఛాన్స్

అక్షయ్ కుమార్ నటిస్తున్న 'ఓ మై గాడ్ 2' సినిమా ఆగష్టు 11న విడుదలకి చిత్ర నిర్వాహకులు సన్నాహాలు చేసుకున్నారు. అమిత్ రాయ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా విడుదల వాయిదా పడే సూచనలు కనపడుతున్నాయి. ఈ సినిమాకి సెన్సార్ బోర్డు కొన్ని అభ్యంతరాలు తెలిపినట్టుగా వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా ట్రైలర్ కి సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చింది, కానీ సినిమాకి అయితే మాత్రం చాలా అభ్యంతరాలు తెలిపింది అని అంటున్నారు. ఈ సినిమా 'ఓ మై గాడ్' అనే సినిమాకి సీక్వెల్. ఇందులో అక్షయ్ కుమార్, పంకజ్ త్రిపాఠి, యామి గౌతమ్ ప్రధాన పాత్రల్లో కనపడనున్నారు. అయితే ఇందులో అక్షయ్ కుమార్ శివుడి పాత్ర పోషిస్తున్నాడు, అయితే అదే పాత్రకి సెన్సార్ బోర్డు అభ్యంతరం తెలిపినట్టుగా వార్తలు వస్తున్నాయి. అదీ కాకుండా అందులో సుమారు ఒక 20 చోట్ల సెన్సార్ బోర్డు కట్స్ చెప్పిందని కూడా తెలుస్తోంది. ఇవన్నీ కలిపితే ఇప్పటికప్పుడు సినిమా మార్పులు చెయ్యడం సాధ్యం కాకపోవచ్చు కాబట్టి, ఆ సినిమా విడుదల వాయిదా వెయ్యడం మంచిదని ఆలోచిస్తున్నట్టుగా తెలిసింది. సెన్సార్ బోర్డు చెప్పిన కట్స్ వలన సినిమాలో కథ దెబ్బ తింటుందని, చిత్ర నిర్వాహకులు ఏమి చెప్పదలచుకున్నారో అది సాధ్యం కాదని, అందువల్ల కట్స్ చెయ్యడం కూడా సరికాదని, దీనివల్ల సినిమా బాగా దెబ్బ తింటుందని నిర్వాహకులు అనుకుంటున్నారు. దీనికి వాయిదా వేసి మళ్ళీ అవి సరిచేసి ముందుకు రావటం మంచిదనే అభిప్రాయానికి వచ్చినట్టుగా కూడా తెలిసింది. ఈ సినిమా 2012 లో వచ్చిన 'ఓ మై గాడ్' సినిమాకి సీక్వెల్ గా తెరకెక్కింది. సెక్స్ ఎడ్యుకేషన్ మీద ఇది ఒక సెటైరికల్ కామెడీ సినిమాగా రూపొందుతున్న విషయం తెలిసిందే, దీన్ని వయాకామ్ 18 స్టూడియోస్ నిర్మాణ సంస్థ సుమారు రూ.150 కోట్ల భారీ బడ్జెట్లో నిర్మించింది. అయితే ఇప్పుడు సెన్సార్ అభ్యంతరాలు రావటంతో వాళ్ళు చెప్పిన కట్స్ చేసేసి సినిమా విడుదల చెయ్యాలా, లేకా మళ్ళీ కొన్ని సన్నివేశాలు రిషూట్ చెయ్యాలో అనే ఆలోచనలో చిత్ర టీం ఉందని తెలుస్తోంది. ఈ అక్షయ్ కుమార్ సినిమా ఇంకో నటుడు సన్నీ డియోల్ , అమీషా పటేల్ సినిమా 'గదర్ 2' తో పోటీ పడుతోంది.

## కాప్రా సర్కిల్ పరిధిలో

# అక్రమ నిర్మాణాల జోరు

- ముున్సిపల్ అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు
- అనుమతులు లేకున్నా అధికారుల అండదండలు ఉంటే చాలు
- కాసులు కురిపిస్తే చాలు అక్రమ నిర్మాణాలు కనపడవా.?
- కొత్తగా వచ్చిన ఏసిపి స్పందించే నా.? చర్యలు తీసుకునేనా.?





కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా మున్సిపల్ కార్యాలని కూత వీడు దూరంలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు నిద్రపోతున్నారా.? అనుమతులు ఉన్నా లేకున్నా టౌన్ ప్లానింగ్ అధికారుల అండదండలు అక్రమ నిర్మాణదారులకు పుష్కలంగా ఉన్నాయని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు ఫిర్యాదు చేసిన చూసి చూడనట్టు ఉండడంతో కాప్రా సర్కిల్ లో అక్రమ నిర్మాణాలకు అంతు లేకుండా పోయిందని స్టిల్ లో కమర్షియల్ దుకాణాలు, పెంట్ హౌస్ లు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కమలానగర్ పరిధిలోని ఎదురింటి నెంబర్1-7-165 స్టిల్ లో కమర్షియల్ దుకాణాలు పెంట్ హౌస్ లు నిర్మిస్తున్న ఇప్పటివరకు ఒక నోటీసు కూడా ఇవ్వకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్థానిక కార్పొరేటర్ కు, అధికారులకు ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోవడం లేదని అక్రమ నిర్మాణదారులు కాసులు కురిపిస్తే చాలు అక్రమ నిర్మాణాలు నిర్మించుకోవచ్చని కార్పొరేటర్, అధికారుల కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలను కూడా కాప్రా సర్కిల్ అధికారులు ఏమాత్రము లెక్కచేయడం లేదని అధికారులను బదిలీ చేసిన బదిలీపై వచ్చిన అధికారి కూడా అక్రమ నిర్మాణాలకు అలానే ప్రోత్సహిస్తున్నారా.? లేక చర్యలు తీసుకుంటారా అని చర్చ జరుగుతోంది. ఇప్పటివరకు నోటీసులు కూడా ఇవ్వకుండా డ్యూటీ చేశారు అంటే విధి నిర్వహణలో పూర్తిగా విఫలమైనారని అవినీతికి అక్రమాలకు పాల్పడ్డ అధికారులు సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్న అధికారులు కిందిస్థాయి సిబ్బందిపై ఎందుకు చర్యలు తీసుకుంటూ లేరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కాసులు కురిపిస్తే చాలు అక్రమ నిర్మాణాలు అధికారుల కంటికి కూడా కనిపియ్యవని అధికారులు సైతం అక్రమ నిర్మాణదారులకు ప్రోత్సహిస్తున్నారని దినపత్రికలో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా పోయిందని మున్సిపల్ శాఖ అంటేనే ప్రజలకు నమ్మకం పూర్తిగా పోయిందని అవినీతి అక్రమాల అధికారులకు మున్సిపల్ శాఖ కేరాఫ్ అడ్రస్ గా మారిందని కాసులు ఉంటే చాలు అధికారులు సైతం మన పక్కనే ఉంటారని మున్సిపల్ శాఖలో అక్రమ నిర్మాణాలు అనుమతులకు విరుద్ధంగా కడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు చూస్తూ ఉండడానికి గల కారణం అధికారులకు కాసులు సమర్పిస్తే అక్రమ నిర్మాణాలు కనపడవు అన్నట్లుగా మారింది పరిస్థితి. ఇప్పటికైనా జిహెచ్ఎంసి కమిషనర్, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### న్యాక్ ఇంజనీర్లు డ్యూటీ చేస్తున్నారా.? నిద్రపోతున్నారా.?

జిహెచ్ఎంసిలో టీఎస్ బిపాస్ చట్టం తర్వాత న్యాక్ ఇంజనీర్లు అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు జారీ చేయాలి. 30 సర్కిల్లోని చాలా సర్కిల్ లతో పాటు కాప్రా సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న న్యాక్ ఇంజనీర్లకు ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో అసలు తెలియనే తెలియదు. వీళ్ళు అక్రమ నిర్మాణాల వద్దకు వెళ్లడం లేదు. ఫీల్డ్ వర్క్ అసలు చేయడం లేదు. అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఎంతవరకు ఉన్నాయో వీళ్లకు అసలు తెలియదు. వీళ్ళు కేవలం కార్యాలయానికి పరిమితి కావడంతో అక్రమ నిర్మాణాలను గుర్తించి నోటీసులు ఇవ్వకపోవడం జరుగుతుంది. కేవలం ఇక్కడ డెమోలిష్ టీం లో డ్యూటీ చేసే కొంత మంది వెళ్లి అక్రమ నిర్మాణాలను గుర్తించి టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలుపుతున్నారు. వాళ్లే అన్ని తామై చూసుకుంటున్నారు. దానితో న్యాక్ ఇంజనీర్లు డమ్మీగా మారిపోయి కాలక్షేపం చేస్తున్నారు. మరి కార్యాలయంలో కూర్చోబెట్టడానికి మాత్రమే పరిమితమైన న్యాక్ ఇంజనీర్ల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని జిహెచ్ఎంసి పరిధిలో న్యాక్ ఇంజనీర్లను పూర్తిగా తొలగిస్తే వాళ్లకు ఇచ్చే జీతాల వల్లనైనా జిహెచ్ఎంసి కి కొంత ఆర్థిక భారం తగ్గుతుందని దీనిపై మంత్రి కేటీఆర్, జిహెచ్ఎంసి కమిషనర్ ఒక్కసారి ఆలోచిస్తే బాగుంటుందని ప్రజలు సూచిస్తున్నారు.

## దాసోజు శ్రవణ్‌ను

# వరించిన ఎమ్మెల్సీ పదవి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసోజ్ శ్రావణ్ ను ముఖ్యమంత్రి కెసిఆర్ నియమించారు. తనను గుర్తించి ఎమ్మెల్సీ పదవి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నిర్మల్ లో

# ఈటల రాజేందర్ పర్యటన



నిర్మల్(ప్రశ్న న్యూస్) నిర్మల్ జిల్లాలో బిజెపి నేత ఈటల రాజేందర్ పర్యటించారు స్థానిక బిజెపి నేతల తో కలిసి వరదలతో పంటనష్ట పోయిన ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ... కడెం ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు కూడా చేపించని స్థితిలో ఈ ముఖ్యమంత్రి ఉన్నారన్నారు... వరదల వలన వేలాది ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులను ముఖ్యమంత్రి పరమర్శించకుండా ఫామ్ హౌజ్ లో ఉన్నాడని ఎద్దేవా చేశారు....

# రైతు రుణమాఫీ ఇంకెప్పుడు.?

## ప్రో. కోదండరాం




- ప్రజలను వంచిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం
- రైతు రుణమాఫీ మరిచారా.? ఇచ్చిన హామీలేమాయే
- పాత హామీలను పక్కకు నెట్టి కొత్త హామీలతో ఎన్నికల ప్రచారాని సిద్ధ మవుచున్నారా.?
- బూటకపు హామీలతో లేని ఆశలు రేక్కెత్తించి రైతులను నట్టేట ముంచిండ్రు
- రైతుబందును ఎరగా వేసి సబ్సిడిలను ఖతం చేసిండు
- రుణాలు మాఫి కాక బ్యాంకర్లను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు
- గులాభి ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పని చేయాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కల్లభోల్లి మాటలతో లేని ఆశలను రేకేత్తింస్తు తెలంగాణ రైతాంగాన్ని కేసిఆర్ ప్రభుత్వం నట్టేట ముంచుతుంది. రైతుబందు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకునే వారు రైతులకు అందాల్సిన అన్ని రకాల సబ్సిడిలను రద్దు చేసిందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రో. కోదండరాం ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వం రైతులకు ఇస్తున్న బీమాను ఎంత మంది రైతులకు అందిందని ప్రశ్నించారు. తోమ్మిదిన్నర ఏళ్లుగా పథకాల పేరుతో కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని మండి మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో రూ.లక్ష రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. దళితుడిని సీఎం చేస్తానన్న కేసీఆర్ తానే గద్దెనెక్కి తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా మార్చుకున్నారని ఆరోపించారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కర్షకులు కార్మికులు పిలుపు నిచ్చారు. ఇతర పార్టీలో నుంచి వచ్చిన ప్రతి కార్యకర్తకు టీజేఎస్ లో సముచిత స్థానం లభిస్తుందన్నారు. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని గతం ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధి పనులే నేటికీ దర్శన మిస్తుండగా కమీషన్ల కక్కుర్తితో వాటిని ధ్వంసం చేసి చరిత్రను చెరిపేసే కుట్రలను అమలు చేస్తున్నారని విమర్శించారు. వ్యవసాయాన్ని సాఫీగా చేసుకునేందుకు బ్యాంకు రుణాలపై ఆధారపడి అష్టకష్టాలు పడుతున్న రైతుల రుణమాఫీపై అంతులేని ఆశలను పెంచి, ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో రుణాలు తీసుకున్న రైతులను బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తు ప్రభుత్వ తీరుపై మండి పడుతున్న ప్రభుత్వం తీరు మారకపోవడం బాధాకరమన్నారు. గతంలోఇచ్చిన హామీలని అటకెక్కించి కొత్త హామీలతో మళ్ళీ మోసం చేసి ఎన్నికల్లో పబ్బం గడుపుకునే కుట్రలకు తెర లేపారని, వచ్చే ఎన్నికల్లో బీ.అర్.ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు ప్రో. కోదండరాం పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌లో మరోమారు

# దంచికొట్టిన వాన

### భారీ వర్షంతో నగరంలో ట్రాఫిక్ కష్టాలు



హైదరాబాద్, :దాదాపు మూడు రోజులపాటు తెరపిచ్చిన వరుణ దేవుడు.. ఉన్నట్టుండి హైదరాబాద్ మహానగరంపై మరోసారి విరుచుకుపడ్డాడు. సోమవారం సాయంత్రం భారీ వర్షం పడింది. అరగంటపాటు దంచికొట్టింది. దాదాపు 30 నిమిషాలపాటు జోరుగా పడిన ఈ వానతో నగరం మరోసారి తడిసి ముద్దయ్యింది. లింగంపల్లి, చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అశోక్‌నగర్, లక్డీకపూల్‌తోపాటు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లపై నీళ్లు నిలిచి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. దీంతో నగరవాసులకు మరోసారి ట్రాఫిక్ కష్టాలు ఎదురయ్యాయి. రామంతపూర్, అంబర్ పేట్, మలక్‌పేట్, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, పంజాగుట్ట, సోమాజిగూడ పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది. అంతేకాకుండా అమీర్ పేట్, ఎస్ఆర్ నగర్, సనత్ నగర్ పరిసర ప్రాంతాల్లోనూ వర్షం దంచికొట్టింది. ఇక ఉద్యోగులు, విద్యార్థులు ఇళ్లకు చేరుకునే సమయం కావడంతో మరోసారి ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడింది. సచివాలయం ప్రాంతంలో భారీ వర్షం పడడంతో రోడ్లన్నీ నీటితో నిండిపోయాయి.

## 11 టన్నుల టొమాటో లారీని

# లూటీ చేసిన కేటుగాళ్లు






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) అంతరాష్ట్ర ముఠానాయకులు రూటే సపరేట్.కాలంబట్టి, పరిస్థితులను దృష్టిలో పెట్టు కొని దొంగతనాలకు పాల్పడు తుంటారు.ప్రస్తుతం దేశంలో దొంగలు రూట్ మ్యాప్ మారిందని చెప్పగనే చెబుతు న్నాయి టొమాటో చోరీ సంఘ టనలు.దేశంలో ఉన్న ఇరవై తొమ్మిది రాష్ట్రంల్లో కొన్ని రాష్ట్రాల్లో అల్పపీడనం ద్రోణి ప్రభావంతో ఉత్తర, ఈశాన్య రాష్ట్రాల్లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు నిత్యావ సర వస్తువులు కూరగాయలు ధరలు పెరిగి సామాన్యులకు చుక్కలు చూపిస్తుంటే, మరో పక్క అంతరాష్ట్ర కేటుగాళ్లు కు వరంగా మారింది టొమాటో. తమిళనాడు రాష్ట్రంలో ఓరైతు టొమాటో సాగు చేయగా కోత కు వచ్చిన సమయానికి దొంగ లు టమాటా చోరీ చేసిన విషయం తెలిసిందే, ఆపై తెలంగాణ రాష్ట్రం లో వికారాబాద్ జయరబాద్ మార్కెట్లో ఏల్మేట్ ధరించి మరో కేటుగాడు రాత్రి సమయంలో మూడు ట్రేల టొమాటోలను చోరికి పాల్పడిన విషయం విదితమే, ఎవ్వరూ ఊహించని రీతిలో టొమాటో లారీ మధ్యప్రదేశ్ భోపాల్ లో చోరీ చేసిన దొంగలు,కర్ణాటకు చెంది న ఎస్వీటీ ట్రైడర్స్యాజిమాని మునిరెడ్డి దుకాణం నుంచి సుమారు పదకొండు టన్నుల టొమాటో లారీ మధ్యప్రదేశ్ భోపాల్ కు బయలు దేరింది. మార్గమధ్యలో చోరీ అయిన్నట్ల సమాచారం సదరు కమీషన్ ఏజెంటుకు తెలియడంతో కర్ణాటక పోలీసులకు ఇరవై ఒక్క లక్షల విలువైన టొమాటో లారీ దొంగతనానికి గురైనట్లు ఫిర్యాదు చేసిన ట్రైడర్ ముని రెడ్డి.ఇలా వరస దొంగతనాలు చోటు చేసుకోవడం వింతలో వింతై టామాట లారీ చోరీ సోషల్ మీడియాలో హాట్ టాపిక్గా మారిందనడానికి అతిశయోక్తి లేదు.ఏదేమైనా దేశానికి మదనపల్లి రైతులు ఆదర్శం అయ్యారు.

ఈ మధ్య జిన్నారం మండలం కౌడిపల్లి గ్రామానికి చెందిన రైతు బాన్సువాడ మైపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శం కావడంతో సిఎం కేసిఆర్ టొమాటో రైతుని అభినందిం చారు.ప్రస్తుతం మార్కెట్లో నిన్నటి టొమాటో ధర (ఒక బాక్స్ అంటే ఇరవై ఐదు కిలోల బరువు గల టమాటా) మూడు వేల ఐదు వందలు. పేదవాడికై నా,సంపన్నులకైన టొమాటో, మిర్చి లేనిదే ముద్ద దిగదు. అలాంటి రెండింటికీ దిక్కేది, దొంగల పాలు తప్ప.ప్రస్తుత వర్షాలు ఇలానే కురుస్తుంటే భవిష్యత్తులో రైతు సాగు చేసిన ప్రదేశం నుంచి మార్కెట్ వరకు పోలీసుల సహకారంతో తరలించాల్సిన పరిస్థితి వచ్చి నా ఆశ్చర్యపోకండి.ఏదేమైనా మరో రెండు మాసాలు గడుస్తే కానీ లోకల్ పంట వస్తేగాని టొమాటో ధరలు కిందికి దిగి రావుఅంటున్నారు నిపుణులు బోయిన్పల్లి మార్కెట్లో టొమాటో బాక్సులు అధికంగా ఉంటే మాత్రం మార్కెట్ యార్డు అధికారులు, పాలకమండలి చర్చించి అవుట్ పోస్ట్ఏర్పాటు చేస్తే బాగుంటుందని కమీషన్ ఏజెంట్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TEL-